

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 27 | జూలై | 2025 | పేజీలు : 21




# వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 26, మేజర్ న్యూస్...

వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్ర భుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి , రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్ , సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ నగర అభివృద్ధి పై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో కలిసి ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్ టైల్స్



మిగతా 2లో..

4170 కోట్ల తో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం

ప్రతి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలి

మెగా టెక్స్ టైల్ పార్క్ లో స్థానిక యువత కు ఉపాధి, ఉద్యోగ కల్పన కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




5 లో

ఎడతెరపిలేని వర్షం

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు... జలపాతాలకు జలకళ

## భారీ వర్షాలతో నిలిచి పోయిన బొగ్గు ఉత్పత్తి

30 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం



8 లో

## 27 అడుగులకు చేరిన

# లక్నవరం నీరు

ఆనందంలో అన్నదాతలు...పెరగనున్న పర్యాటకులు

గోవిందరావుపేట, జులై 26 (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణలోనే అద్భుతమైన పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన లక్నవరం చెరువులోకి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతుంది. 32.5 అడుగుల సామర్థ్యం గల లక్నవరం చెరువు మండల వాసులకు కల్ప తరువు. ఈ చెరువు కింద సుమారు 12వెల ఎకరాలు పంట పండుతుంది. వేలాది కుటుంబాలు లక్నవరం చెరువు నీటిని ఆధారం చేసుకుని జీవనాధారంగా బ్రతుకుతున్నారు. ఈ క్రమంలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న

మిగతా 2లో..





## 27 అడుగులకు చేరిన

# లక్నవరం నీరు

మొదటి పేజీ తరువాయి..

వర్షాలకు వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతుంది. శనివారం సాయంత్రం వరకు 27 అడుగుల వరకు లక్నవరం నీరు చేరుకుంది. దీంతో అన్నదాతల్లో ఆనందం వెల్లువెత్తుతుంది. ఖరీఫ్ పంటకు ఇక డోకా లేదని అన్నదాతల సంబరం చేసుకుంటున్నారు. మరోవైపు దట్టమైన అడవులు, పచ్చని కొండల మధ్య సహజసిద్ధంగా కాకతీయుల ముందు చూపుకు లక్నవరం చెరువు నిలువెత్తు అద్దం. ఎన్నో అందాలను సొంతం చేసుకున్న లక్నవరం చెరువు అందాలు చూసేందుకు పెద్ద సంఖ్యలో పర్యటకులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. గత రెండు నెలల కాలంగా లక్నవరం చెరువులో నీరు లేకపోవడంతో పర్యటకుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల లక్నవరంలోకి వరద నీరు వచ్చి చేరడంతో బోటింగ్ ప్రారంభమైంది. పర్యటకుల కోసం ఆహ్లాద కరమైన వాతావరణంలో ఎంటర్టైన్మెంట్ గేమ్స్, బోటింగ్, పర్యాటకశాఖ ఏర్పాటు చేసింది. ఎన్నో రకమైన వసతి సదుపాయాలు సైతం స్థానికంగా ఉండటంతో పర్యటకులు ఇక్కడికి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో స్థానికులకు సైతం ఉపాధి దొరుకుతుంది. అటు అన్నదాతలకు, ఇటు పర్యాటకులకు, స్థానికులకు లక్నవరం చెరువు కల్పతరువుగా మారింది.



# వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు రూ 5 లక్షలు**

**వచ్చే నెల 15 లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి**

**శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధి**

**పనులపర్యవేక్షణ కు తానే స్వయంగా వస్తా**

**వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైన భూమిని గుర్తించాలి**



మొదటి పేజీ తరువాయి..

పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాల పై సమీ క్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన కు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పని చేస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నాడు లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొనిఅధికార యంత్రాంగం పని చేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్ర మాలకు సంబంధించిన డిపిఆర్ టెండర్ పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పని చేయాలని సూచించారు. రూ. 4170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ను ఏర్పాటు చేస్తున్నామని పనులు వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారిగా చేపట్టాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణ కు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని, రెండు రోజుల క్రితం 205 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. భూ సేకరణ కు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామని తెలిపారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కింద 1398 మంది లబ్దిదారులను గుర్తించి 863 ప్లాట్ లు కేటాయించడం జరిగిందని పేర్కొ న్నారు. కాలనీకి సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మౌలిక సదుపాయాల కల్పన పూర్తి కావాలని ఆదేశించారు. వెటర్నరీ హాస్పిటల్ , ప్రాథమిక పాఠశాల , గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం నిర్మించా లని , మెగా టెక్స్ టైల్స్ పార్క్ లో స్థానిక యువత కు ఉపాధి ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి సూచనల ప్రకారం ఎమ్మెల్యే లను భాగస్వామ్యం చేసి ప్రతి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను వచ్చే నెల 15వ తేదిలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్దిదారుల ఎంపిక ను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ల ను మంత్రి ఆదేశించార. అసంపూర్తిగా ఉన్న ఇండ్ల ను పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వమే లబ్దిదారులకు 5 లక్షల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నా కూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ఇసుక, చెల్లింపులు, లబ్దిదారుల ఎం పిక లో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసకోవాలని సూచించారు. శ్రావణ మాసం మొదలైన నేపథ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ఫిర్యాదులు , సందేహాలు, సమస్యల పరిష్కారానికి హైదరాబాద్ లోని హౌసింగ్ కార్యాలయంలో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. శ్రీ భద్రకాళి ఆలయ మాడ వీధులతో పాటు కళ్యాణ మండపం, పూజారి నివాసం, విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రణాళికను రూపొందించుకొని పని చేయాలని ఆదేశించారు. అమ్మ వారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణ కు తానే స్వయంగా వస్తానని చెప్పారు. రోప్ వే, గ్లాస్ బ్రిడ్జి తో సహాఅన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తి చేయాలన్నారు. భద్రకాళి చెరువు ప్రాంతంలో ఇంత వరకు 3.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలలించామని 2..06 కోట్ల రూపాయల మట్టిని విక్రయించామని అధికారులు తెలిపారు. వర్షాకాలం పూరైన వెంటనే చెరువు మట్టిని తరలించాలని మంత్రి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనకు అనుగుణంగా వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడడానికి మండలానికి సంబంధించిన ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని తెలిపారు. సమావేశంలో ఎంపి బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, అంజి రెడ్డి, బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వివిధ శాఖ లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాల కు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.



# పలు బాధిత కుటుంబాలకు ఝాన్సీ రెడ్డి పరామర్శ



తొర్రూర్ జులై 26 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రురు మండలం గోపల గిరి గ్రామంలో ధర్మారపు సుమలత ఇటీవల మరణించగా ఆమె కుటుంబాన్ని. చింతలపల్లి (కొమ్మనపల్లి ) గ్రామంలో గుగులోత్ హచ్చి మరణించగా, చర్లపాలెం గ్రామంలో కిష్టయ్య సుత్తి మాల వెంకటయ్య గుర్తూరు గ్రామంలో ఏర్పుల ఉపేందర్ అనారోగ్యంతో బాధపడుతుండగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా నేను అండగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కి కార్యకర్తలే, సైనికులని రాబోయే సంస్థ గత ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పాలకుర్తి నియోజకవర్గం అని





రంగాల్లో వెనుకబడిపోయిందని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారంలోకి రాగానే పాలకుర్తి నియోజకవర్గం లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. మేమున్నంతకాలం కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు అర్ధరాత్రి ఆపద వచ్చిన గుమ్మం తడితే వారిని కంటికి రెప్పలా కాపాడుకొని వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, పట్టణ అధ్యక్షులు, సోమరాజ శేఖర్, బ్లాక్ మహిళ అధ్యక్షులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## బుగులు వెంకటేశునికి వెండి కిరీటం బహుకరణ



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్), జులై26,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి వార కల్యాణం వేద మంత్రోచ్చరణలతో అర్చకులు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవంలో వివిధ గ్రామాల నుంచి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగాధర్మసాగర్ వాస్తవ్యులు దేవస్థాన డే వాచ్ మెన్ బొల్లం కృష్ణ - సరిత దంపతులు,దివ్య శ్రావ్య రూ. 110,000 ల విలువ గల దాదాపు (873) గ్రాముల వెండీ కిరీటాన్ని మొక్కుబడిగా స్వామి వారికి సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు , ధర్మకర్త మండలి సభ్యులు గోలి రాశేఖర్, వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేశ్, ఆలయ ఈవో బి. లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు,సాయి కుమారచార్యులు అన్న ప్రసాద దాతలునారగోని నరేష్ కుమార్ సుజని దంపతులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలపై విద్యార్థులకు అవగాహన



పర్వతగిరి ( జులై 26 )సూర్య న్యూస్: జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా జిల్లాలో రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా శనివారం హెల్త్ న్యూట్రిషన్ అవగాహనా కార్యక్రమం కొనసాగింపుగా పర్వతగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒకేసారి స్థానిక ఎంపీఓ శేషు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు అశ్వగంధ, రనపాల, తిప్పతీగ, తులసి, కలబంద అనే 5 రకాల ఔషధ మొక్కలపై విద్యార్థులకు అవగాహన కొరకు అవి వాడుకొనే విదంగా మెడిసినల్ ప్లాంట్స్ పెట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్య దేవి, మండల ప్రత్యేకాధికారి డి.సి.ఓ నీరజ పాల్గొని మండల అధికారులను, పలువురు పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఓ సుశీల్ కుమార్, ఈ.సీ కే.రాజు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డేవిడ్ రాజుకు ఉత్తమ సేవా అవార్డు

### ప్రజల కు మరిన్ని సేవలు అందిస్తా - డేవిడ్ రాజ్



తొర్రూరు జులై26 మేజర్ న్యూస్ (సూర్య): మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు డేవిడ్ రాజుకు ఉత్తమ సేవలను గుర్తించిన, హోలీ ఫ్రెండ్స్ ఫౌండేషన్ హైదరాబాద్, వారు ఉత్తమ సేవా అవార్డుకు ఎంపిక చేశారు,ఈ అవార్డు ను హోలీ ప్రిన్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్ చేతుల మీదుగా ధర్మారపు డేవిడ్ రాజ్ జిల్లా ఉత్తమ సేవా అవార్డును అందుకోవడం జరిగింది జరిగింది .ఈ సంద ర్భంగా డేవిడ్ రాజ్ మాట్లాడుతూ నాకు అవార్డును అందించిన హోలీ ప్రిన్స్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు, ఈ స్ఫూర్తితో మరెన్నో సామాజిక సేవలు అందించడానికి ఎంతగానో కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

# హెల్త్,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మండలంలోఅకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



నెల్లికుదురు జూలై 26 మేజర్ న్యూస్(సూర్య): హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ల పై సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు.శనివారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కేజీబీవీ,ఆదర్శ పాఠశాలలో జిల్లాఅదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో విస్తృతంగా పర్యటించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా హెల్త్ ప్రొఫైల్ మైంటైన్ చేయాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సాధారణప్రసవాలను ప్రోత్సహించాలని,మాత శిశు మరణాలు జరగకుండాచర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.కేజీబీవీ, తెలంగాణ ఆదర్శ పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న డిజిటల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా జరుగుతున్న క్లాసులను స్వయంగా పరిశీలించి విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలను అడిగితెలుసుకున్నారు, తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్యం న్యూట్రిషన్ సానిటేషన్ లపై ప్రత్యేక చర్యలు కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, పిల్లలకు నాణ్యమైన రుచికరమైన డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని,తరగతి గదులు, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, తదితర ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య, మానసిక స్థితిగతులను గమనిస్తూ ఉండాలని సూచించారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన పరిశుభ్రత పాటిస్తూ ఆహారం సిద్ధం చేయాలని, పిల్లలకు విద్యతోపాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని మానసిక వికాసం కోసం పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, తహసిల్దార్ చందా నరేష్,ఎంపీడీవో సింగారపు కుమార్,ఎంపీ ఓ పద్మ,ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులుఉపేందర్ రావ్ తదితరులు ఉన్నారు.





# మరో మూడు రోజులు అతి భారీ వర్షాలు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కన్నాయిగూడెం ఎస్ఐ ఇ.వెంకటేష్



కన్నాయిగూడెం, జులై 26(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ పలు గ్రామలను సందర్శించి, వర్షం వల్ల ఏర్పడిన పరిస్థితులను సమీక్షించారు.భారీ వర్షాల కారణంగా వాగులు, వంతెనల వద్ద ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం డయల్ 100కు కాల్ చేయాలని స్పష్టం చేశారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు వాగులు, వంతెనలను దాటడం మానుకోవాలని ఎస్ఐ హెచ్చరించారు. సెల్ఫీలు తీసుకోవడం లేదా చేపల వేటకు వెళ్లడం వంటి ప్రమాదకర కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. ఈ సందర్భంలో, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ప్రజలు అధికారుల సూచనలను పాటించి, సురక్షితంగా ఉండాలని, అధికారులు,పోలిస్ శాఖ అప్రమత్తంగా ఉందని తెలిపారు.విద్యుత్ తీగలను,కరెంటు స్థంబాలను తాకవద్దని,శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండవద్దని,అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని,వర్షం వల్ల ఏర్పడే ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ శాఖ ముందు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.





# ఎంసిహెచ్ ను సందర్శించిన కలెక్టర్ దంపతులు



పసివాణ్ణి లాలించిన కలెక్టర్ సతీమణి

భావోద్వేగానికి గురైన కలెక్టర్ దంపతులు

ఎక్కడ పడితే అక్కడ పసిపాపలను వదిలేయొద్దు

అవసరం లేకపోతే ఊయల లో ఉంచండి

శిశువులను అధికారులు అక్కున చేర్చుకుంటారు

వదిలి వేసిన నవజాత శిశువు ఆరోగ్యంపై సమీక్ష

ప్రతీ జీవి కి జీవించే హక్కు ఉంది

మానవత్వం గా వ్యవహరించాలని హితవు

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జూలై 26, మేజర్ న్యూస్ సూర్య: కళ్ళు తెరవని పసిబిడ్డ ను మానవత్వం, కనికరం లేని ఓ తల్లి వదిలి వెళ్ళిపోతే.... విషయం తెలిసిన ఓ అమ్మ మనసు ఆ బిడ్డ పైకి లాగింది. బిడ్డ ఆరోగ్యం ఎలా ఉందొ... ఒక్కసారి ఆ బిడ్డను చూడాలని... ఒక్కసారి తన వొడిలోకి తీసుకోవాలని అనుకున్నది ఆ అమ్మ...ఆ అమ్మ మరెవరో కాదు.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సతీమణి డాక్టర్ సయ్యద్ అమ్రిన్.జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కిలాశాపూర్ గ్రామంలో 9 రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిన నవజాత మగ శిశువు ప్రస్తుతం మహిళా శిశు ఆరోగ్య కేంద్రం జనగామ లో వైద్య పర్యవేక్షణలో ఉన్న విషయం తెలిసిందే. పసి బిడ్డ ను చూడటానికి కలెక్టర్ దంపతులు ఎం సి హెచ్ ను సందర్శించారు. ఆ బిడ్డ ను చూడాలని ఆనాడే కలెక్టర్ దంపతులు అనుకున్నప్పటికి, అప్పుడే పుట్టిన బిడ్డ.. అందులోను.. ఎలాంటి కనీస వైద్యం అందని ఆ బిడ్డ కి ఇన్ఫెక్షన్ లు సోకే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మెరుగైన వైద్యం అందిన తరువాత శుక్రవారం రాత్రి బిడ్డ ను చూడటానికి కలెక్టర్ దంపతులు ఎం సి హెచ్ కి వచ్చారు. ముందుగా శిశువును కలెక్టర్ సతీమణి కాసేపు తన వొడిలోకి తీసుకోని లాలించింది తాను కూడా ఒక చిన్నారి కి తల్లి కదా, పసి బిడ్డ కి తల్లి అవసరం ఎంత అవసరమో తెలుసుకొని బావోద్వేగానికి లోను అయ్యింది. ఎంతో ముద్దుగా ఉన్న ఆ బిడ్డ ను చూసిఒ పక్క సంతోషం తో.. మరో పక్క బాధతోనే...బిడ్డ కు తానే స్వయం గా అమ్మ గా పాలు తాపించింది. బిడ్డలు దేవుడు ఇచ్చే వరమని అలాంటి బిడ్డలను అనాధ గా వదిలి వెళ్లి పోవడం చాలా బాధాకరమన్నారు.

అనంతరం శిశువు ఆరోగ్య పరిస్థితి, చికిత్సపరమైన వివరాలను డాక్టర్లు, వైద్య సిబ్బందితో కలెక్టర్ దంపతులు అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉయాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను రహస్యంగా వదిలే అవసరం ఉంటే ' ఉయాల'లో వదిలి వెళ్లాలని వారి వివరాలను గొప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అంతేగాని ఎక్కడ పడితే అక్కడ పసి బిడ్డలను వదిలివేయడం సమంజసం కాదన్నారు. ప్రతి జీవికి జీవించే హక్కు ఉంటుందని, పిల్లలు అవసరం లేని వాళ్ళు నవజాత శిశువులని ఊయలలో వదిలేయలని అధికారులు అక్కున చేర్చుకొని ప్రభుత్వం వారికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందన్నారు. ఎవరికైనా పిల్లల్ని అప్పగించాల్సిన పరిస్థితి ఉంటే చైల్ ప్రొటెక్షన్ యూనిట్ ను సంప్రదించవచ్చని , చైల్ హెల్ప్లైన్ 1098 లేదా రీరీరీ.ఛ్చిట్ప్.రీఛీఛీ.జౌరి.జీ ద్వారా చట్టబద్ధమైన దత్తత ప్రక్రియను అనుసరించవచ్చని తెలిపారు. పిల్లలను అనధికారికంగా దత్తత ఇవ్వడం,తీసుకోవడం జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం – 2015 ప్రకారం నేరమని,ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై గరిష్టంగా 3 సంవత్సరాల జైలుశిక్ష లేదా 1,00,000 జరిమాన విధించవచ్చన్నారు. కార్యక్రమం లో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ డి. ఫ్లోరెన్స్, డాక్టర్ యశ్వంత్, పెడియాట్రిషన్, నీలిమ నర్సింగ్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ చైల్ ప్రొటెక్షన్ ఆఫీసర్, రవికాంత్, చైల్ హెల్ప్లైన్ ( 1098) ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రవికుమార్, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీ రేటుకే రైతులకు ఎరువులను విక్రయించాలి

**మండల వ్యవసాయ అధికారి యాస్మిన్**

**ఫర్టిలైజర్ షాపులను ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాల ఆకస్మిక తనిఖీ**

నెల్లికుదురు జులై 26 మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మార్పీ రేటుకే రైతులకు ఎరువులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి యాస్మిన్ అన్నారు. శనివారం మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆగ్రోస్ రైతు సేవ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, ఎరువుల నిలువను, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎమ్మార్పీ రేట్ కన్నా అధికంగా అమ్మిన, కొరత సృష్టించిన సంబంధిత డీలర్ల పై కఠిన చర్యలు, తీసుకొని లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు అవసరం మేరకు యూరియా ఎరువులు వాడాలని అధికంగా వారి భూసారాన్ని తగ్గించకూడదని, అధికంగా ఎరువులు వాడడం వల్ల భవిష్యత్తులో పంట దిగుబడి సూచించారు. మండలంలోని రైతులకు అందుబాటులో అవసరమైనంత యూరియా ఉందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలలో, ప్రైవేటు డీలర్ షాపులలో 256 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన పడవద్దుఅని సూచించారు.

## ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలి

**జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

**బండ్ల గూడెం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని**

**మొక్కను నాటిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



లింగాల గణపురం, జూలై 26, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శనివారం లింగాల గణపురం మండలం బండ్లగూడెం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని అధికారులు స్వయం మహిళా సంఘాల సభ్యులతో కలిసి మొక్కలను నాటారు.స్వయం సహాయక సంఘాల మహిళలందరూ ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి ఇంటికి ఇండ్లలో పెంచుకునే 6 మొక్కలను మహిళలకు అందజేస్తూ అందజేసిన ప్రతి మొక్క నాటే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒక్క మొక్క కూడా వృధా కానీయరాదన్నారు. పచ్చదనం పెంపుతో పర్యావరణం పరిరక్షింప బడుతుందని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ప్రతి ఒక్కరికి అవగాహన పరచాలన్నారు.అంతేగాక మొక్కలు పెంచకపోతే ఆక్సిజన్ కొరత ఎదుర్కొంటామని భవిష్యత్ తరాలకు ఇబ్బం దులు ఎదురవ్వకుండా అందుకు కావలసిన మొక్కలు విరివిగా నాటాల న్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలో చేపట్టాలని విస్తృత ప్రచారం చేయాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మండల అభివృద్ధి అధికారి, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కౌశిక్ రెడ్డికి మెదడు మోకాళ్ళలోకి జారింది

**తక్షణమే సీఎం రేవంత్ రెడ్డికి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి**

**లేనిపక్షంలో కౌశిక్ రెడ్డిని కమలాపూర్ మండలంలో తిరగనివ్వం**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్**

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని దున్నపోతు తో పోల్చుతూ ఫ్లెక్సీ తో ఊరేగింపు**

**అనంతరం బస్టాండ్ కూడలిలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం**



కమలాపూర్ జూలై 26 మేజర్ న్యూస్ సూర్య : సీఎం రేవంత్ రెడ్డి హీరోయిన్ ల ఫోన్ లతో పాటు కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు ల ఫోన్లు టాప్ చేస్తున్నట్లు ఆరోపించడాన్ని ఖండిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మార్వో ఆఫీస్ నుండి బస్టాండ్ కూడలి వరకు దున్నపోతు మీద ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీ పెట్టి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ కూడలిలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యేగా తనను గెలిపించకపోతే కుటుంబం అంతా ఆత్మహత్య చేసుకుంటామంటే గెలిపించిన పాపానికి నియోజకవర్గ ప్రజల పరువును కౌశిక్ రెడ్డి బజారుకు ఈడుస్తున్నారని మండి పడ్డారు. కల్వకుంట్ల కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బానిసై వారు ఏ స్క్రిప్ట్ రాసి ఇస్తే అదే మీడియా ముందు మాట్లాడుతున్నారని అలాంటి వాడిని ఎందుకు ఎమ్మెల్యే గా గెలిపించుకున్నామా అని ప్రజలు తలలు బాదుకుంటున్నారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి బానిసైన కౌశిక్ రెడ్డి మెదడు తల నుండి మోకాళ్ళలోకి జారి ఉంటుందని అందుకే మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఫోన్ లు ట్యాపింగ్ చేసే నీచమైన చరిత్ర మీ బిఆర్ఎస్ ప్రభుత్వం ది అని గత కొంత కాలంగా అది రుజువు అవుతూనే వస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాతనే పేద ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి ప్రజా సంక్షేమం కోసం 24/7 పని చేస్తున్నారని కొనియాడారు. అతిపెద్ద సవాల్ గా మారిన బీసీ రిజర్వేషన్ బిల్లు ను అసెంబ్లీలో ఆమోదం పొందేలా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన విషయం గుర్తుకు లేదా అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ పై నిండు శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రంగా చరిత్రలో నిలిచిపోయేలా చేస్తాం అని ఇచ్చిన మాటకు కట్టుబడి చేసి చూపించింది కౌశిక్ రెడ్డి కళ్ళకు కనిపించలేదా బహుశా కౌశిక్ రెడ్డి కళ్ళకు పొరలు వచ్చాయేమో అని ఎద్దేవా చేశారు. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో కమలాపూర్ మండలంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకుని బాధ్యతాయుతంగా నడుచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలసాని రమేష్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, మాజీ ఎంపిటిసి మౌటం కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి,తడక శ్రీకాంత్,శ్రీనివాస్,పూజారి రమేష్, ఆడేపు విజయ, శంభునిపల్లి మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి, అంబాల మాజీ సర్పంచ్ రవి కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.






# విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

పర్వతగిరి (జూలై 26 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు శనివారం రోజున స్ఫూర్తి కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ పి అపర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతగిరి మండల తహసిల్దార్ వెంకటస్వామి విద్యార్థినుల ను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు హాస్టల్ కి ఎందుకు వచ్చామో మన లక్ష్యం ఏమిటి ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని గురువుల యొక్క గొప్పతనాన్ని గూర్చి చెప్పారు .పాఠశాలలో పౌష్టికరమైన ఆహారం అందిస్తున్నారని దానిని సక్రమంగా తీసుకోవాలని ఆహారాన్ని వృధా చేయకూడదని జంక్ ఫుడ్ అసలు తీసుకోకూడదని వివరించారు .ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని చేరుకోవడానికి కృషి చేయాలని, తన బాల్య స్మృతులను గుర్తు చేసుకుంటూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికే కృషి చేయాలని అన్నారు. ప్రిన్సిపల్ అపర్ణ మాట్లాడుతూ వెంకటస్వామి ప్రతి విషయంలోనూ మన స్కూలు సర్వతోముఖాభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తున్నారని పాఠశాల లైబ్రరీకి తన వంతుగా ఇంజనీరింగ్ జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ మొదలగు పుస్తకాలను అందించారని వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొన్నారు.





# బొగత జలపాతానికి భారీగా వరద...

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 26, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుంది. లో తట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున వరద నీరు చెరువులు, కుంటల్లోకి చేరి పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్టులోనికి భారీగా నీరు చేరుకుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్లో అధికారులు కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు.



## పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

### జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య

### తాడిచర్ల లో పారిశుధ్య పనుల ఆకస్మికంగా తనిఖీ

మల్హర్, జూలై 26 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో జరుగుతున్న పారిశుధ్య పనులను శనివారం జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధుల దృష్ట్యా పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయడంతో పాటు రోడ్లపై చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. బ్లీచింగ్ పౌడర్, సోడియం హైడ్రోక్లోరైడ్ పిచికారి చేయాలని ఇళ్లల్లో ఉన్నటువంటి పాత కూలర్లలో పాత కుండలలో, ప్లాస్టిక్ వ్యర్థాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉల్లాస్ పై దృష్టి సారించండి

### నిరక్షరాస్యులను,అక్షరాస్యులగా మార్చడమే ఉద్దేశం

### ఎంపిడిఓ - పాక శ్రీనివాస్ లు



గీసుగొండ జులై 26 మేజర్ న్యూస్ (సూర్య): మండలములోని 21 గ్రామాల్లో 15 సంవత్సరాలు నిండి చదవటం,రాయటం రాని నిరక్షరాస్యుల ను, అక్షరాస్యులను చేయటం కొరకు త్వరలో ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించ బోతుందని ఇన్చార్జి ఎంపిడిఓ పాక శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమ నిర్వహణ కొరకు విద్యాశాఖ,సెర్ప్ శాఖ అధికారులతో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా విద్యాశాఖ,సెర్ప్ సిబ్బంది ఇప్పటీ వరకు చేసిన సర్వే ప్రకారం మండలములో 1468 మంది నిరక్ష రాస్యులను గుర్తించినట్లు వారు తెలిపారు.సర్వే పూర్తి నాటికి సుమారుగా రెండు వేల ఒక వంద మంది ఉంటారని అంచనా వేసినట్లు ఆయన తెలిపారు.వారిని అక్షరాస్యులను చేయటానికి వాలంటీర్లను సెర్ప్ సిబ్బంది ద్వారా ఎంపిక చేస్తారని,అభ్యాసకుల బోధనకు అనువైన ప్రదేశాలను పంచాయితి కార్యదర్శులు ఎంపిక చేస్తారని ఎంపిడిఓ వివరించారు.ఈ కార్యక్రమములో విద్యాశాఖ అధికారి యాప సాంబయ్య,సూపర్ డెంట్ కమలాకర్,ఎపియం సురేష్ కుమార్, సీసీ లు శోభ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



జఫర్ గడ్, జూలై 26 మేజర్ న్యూస్ సూర్య: మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసంలో లక్ష్మీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకుని దిగిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అన్నదాన కమిటీ అధ్యక్షులు చిట్టిమల్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడ జరుగుతుందని అన్నదాన కమిటీ తెలిపారు. ఈ రోజున దాదాపు 200 మంది వరకు అన్నదానం నిర్వహించడం జరిగిందని తెలిపారు భక్తులు ఇట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రావణమాసంలో ఐదు శనివారాలు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో. కార్యదర్శి పాలకుర్తి రాజయ్య కోశాధికారి శ్రవణ్ కుమార్ సభ్యులు నాగరాజు హరి శంకర్ సోమేశ్వర్. సుధీర్ సతీష్ రమేష్ శ్రీనివాస్ రామయ్య అనిల్ , ఆ ర్య సంఘం మండలాధ్యక్షుడు, యుగంధర్, అశోక్ దాంశెట్టి సోమేశ్వర్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తొలకరి పలకరింపులతో మొదలైన సాగుబడి

### ఏరువాకకు సిద్ధం అంటున్న రైతులు- రైతన్నలకు

### బాసటగా నిలుస్తున్న ప్రజాప్రభుత్వం

### వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

వర్ధన్నపేట జూలై 26 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో తొలకరి పలకరింపులతో సాగుబడి మొదలవుతుంది అందుకు రైతన్నలు భూములు సిద్ధం చేసుకుని రోహిణి కార్తిలో విత్తనాలు నాటడం మొదలవుతూ రైతన్నలు ఏరువాకకు సిద్ధమవుతారని వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. శనివారం వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో వర్ధన్నపేట మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎరువాక-సాగుబడి కార్యక్రమానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ మృగశిర కార్తిలో వ్యవసాయ సాగుబడి ఊపందుకోవడం ఆనాతిగా వస్తున్న సాంప్రదాయం అని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతన్నలకు వ్యవసాయం ఒక గుదిబండగా మారిందని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వ్యవసాయం దండుగ కాదు ఒక పండుగ అని నిరూపిస్తుందని అన్నారు.






నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ వరి వేసుకుంటే ఉరే అని వ్యవసాయాన్ని హెద్దేవా చేశారు. కానీ నేటి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరి వేసుకొని సన్నాలు పండిస్తే మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాలుకు రూ.500/- బోనస్ ఇస్తూ రైతన్నలను ఆదుకుంటుంది మన ప్రజా ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ రైతన్నలకు ప్రజా ప్రభుత్వం నాణ్యమైన ఎరువులు విత్తనాలు సబ్సిడీపై అందిస్తుందని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మి అటువంటి వారిపై పీడీ యాక్ట్ కేసులు కూడా పెట్టడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు ఎవరు అధైర్య పడకూడదు ఏరువాక మొదలై సాగుబడి ప్రారంభమవుతున్న ఈ తరుణంలో రైతులు వ్యవసాయాన్ని ఒక పండుగలా చేసుకోవాలని హితవు పలికారు. ఈ ఖరీఫ్ మొదలు ప్రారంభంలోనే రైతు భరోసా కింద రైతులకు ఇచ్చే పెట్టుబడి సహాయాన్ని ఒకే రోజులో 70 లక్షల మంది రైతులకు రూ.9900 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. యూరియా కొరత లేదనీ యూరియా మోతాదు మించకుండా వాడుకోనీ నికర లాభాలు పొందాలన్నారు. రైతులు సిఫారసు చేయబడ్డ మోతాదులో మాత్రమే యూరియా వాడి సాగు ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. అధిక యూరియా వాడడం వల్ల పంటలలో చీడ పీడలు, వాతావరణ నీటి కాల్షియం , భూసార తగ్గుదల జరుగుతుందన్నారు. నాన్ యూరియా స్ప్రే చేసుకొవాలనీ , గుళికల యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన్డే వర్క్ షాప్

# ఆన్ సెంట్రల్ స్కీమ్స్ కార్యక్రమ నిర్వహణ

ఏటూరునాగారం. జులై 26.మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారంలో మేరా యువభారత్ వరంగల్ వారి సహకారంతో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ స్కీమ్స్ పై విద్యార్థులకు ఒక వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డి ఈ ఈ టి ములుగు జిల్లా బాధ్యులు శ్రీ సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూడి ఈ ఈ టి ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయని అలాగే కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మరో ముఖ్య అతిథి అన్వేష్ చింతల మాట్లాడుతూ యువభారత్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వాటిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఫైనాన్షియల్ లిటరసీ పై భాస్కర్ గారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వర్క్ షాప్కు హాజరైన విద్యార్థులందరికీ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవీలాల్ ( సూపర్ ఇంటిటెంట్ ఆఫ్ మేరా యువభారత్ ములుగు జిల్లా ) హరికృష్ణ (ఐ సి టి ఎస్ ) ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్. వెంకటయ్య.



డాక్టర్ డి నవీన్ (స్పోరట్స్ సెల్ ఇంచార్జ్ ), డాక్టర్ పి. జ్యోతి ( ఐక్యూఏసి కోఆర్డినేటర్), కనీస్ ఫాతిమా ( ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్) తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు

# 'స్ఫూర్తి' కార్యక్రమం



## జిల్లాలోని 13 మండలాల్లోని 73 ప్రభుత్వ విద్యా సంస్థల్లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహణ

వరంగల్, జూలై 26, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు వినూత్నంగా 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి శనివారం చేపట్టడం జరుగుతోంది. అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాలు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచనల మేరకు స్ఫూర్తి కార్యక్రమాలను శనివారం ఉదయం జిల్లాలోని 13 మండలాలలోని 73 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో 6 నుండి 12 తరగతుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా పాఠశాల ల్లో మండల ప్రత్యేక అధికారులుగా నియమించబడిన వివిధ శాఖల జిల్లా అధికారుల పర్యవేక్షణలో, అపార అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయు లు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నిష్ణాతులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి నిర్వహించారు. యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ విద్యార్థుల అభివృద్ధికి జారీచేసిన అంశాలను దృష్టిలో ఉంచుకొనిరాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకుజిల్లా కలెక్టర్ సత్య శారద ప్రత్యేక శ్రద్ధ వహించి రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులకు సామాజిక సమస్యలపై, జీవన నైపుణ్యాలు, ఆరోగ్యం, పౌష్టికాహారం, పోషణ, ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై, స్వీయ అవగాహన సానుభూతి నైపుణ్యాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు నిర్ణయం తీసుకునే నైపుణ్యాలు, ప్రభావంతమైన కమ్యూనికేషన్, భావోద్వేగ సమతుల్యత నైపుణ్యాలు, ఒత్తిడిని జయించే నైపుణ్యములను విద్యార్థులకు కల్పిస్తూ 73 పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించారు. అనంతరం వన మహోత్సవం లో భాగంగా ఆయా పాఠశాలల ఆవరణలో అధికారులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి పర్వతగిరి మండలం తెలంగాణ మోడల్ స్కూల్ లో , గవిచర్ల మెడల్ స్కూల్ లో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, పర్వతగిరి



మండలం సోమారం పాఠశాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, కెజిబివి వర్ధన్నపేట లో డీఈఓ జ్ఞానేశ్వర్, సంగెం మండలం కేజీబీవీలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, వర్ధన్నపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాల రాయపర్తి లో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, దుగ్గొండి కేజీబీవీ లో జిల్లా ఉద్యానవనాల శాఖ అధికారి శ్రీనివాసరావు, నర్సంపేట్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో డిఎంహెచ్ సాంబశివరావు, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల నెక్కొండలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల సంగెంలో జిల్లా మైనార్టీ అధికారి రమేష్, కేజీబీవీ రాయపర్తి లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్, సుమన్, కొండూరు రాయపర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా అగ్నిమాపక అధికారి, కెజిబివి అశోకనగర్ నరంపేటలో సిటీడబ్ల్యూ ఓ సౌజన్య,జిల్లా, మండల స్థాయి అధికారులు మండల ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల ప్రిన్సిపాల్స్, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## కుట్టు శిక్షణతో ఉపాధి పెరుగుతుంది

వరంగల్ (జులై 26 )సూర్య న్యూస్: వరంగల్ నగరంలో కాశిబుగ్గ ప్రాంతంలో వివేకానంద కాలనీలో డివిఆర్ ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్కీం ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఇన్ టెక్స్టైల్ సెక్టార్ సౌజన్యంతో మహిళలకు. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన స్కూల్ డెవలప్మెంట్ స్కీమును అందరూ వినియోగించుకోవాలని ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని ఈ కుట్టి శిక్షణ నేర్చుకుని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు పొంది వారి కుటుంబ పోషణకు ఉపయోగించుకోవాలని వారన్నారు .ఈ శిక్షణ 45 రోజుల పాటు కొనసాగుతుందని బ్యాచ్ వరంగల్ నగరంలో ఐదు కేంద్రాల్లో ఏర్పాటు చేయడమైనది భవిష్యత్తులో కూడా అనేక కేంద్రాలు ఏర్పాటు చేసి కూడా ఈ జిల్లాల్లో ఉపాధి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కల్పిస్తామని డివిఆర్ సంస్థ సెంట్రల్ గవర్నమెంట్ స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ కోఆర్డినేటర్ అనూష ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కళావతి ఆర్గాన్స్ సెక్రటరీ సంపూర్ణ ధనలక్ష్మి సెంటర్ ట్రైనర్ చిప్ప సరిత స్వరూప తో పాటు ఉపాధి శిక్షణ పొందేవాళ్ళు 30 మంది మహిళలుపాల్గొన్నారు

## వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి తీసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ



స్టేషన్ ఘనపూర్, జులై 26,మేజర్ న్యూస్(సూర్య):వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి తీసుకోవాలని స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణఅన్నారు.శనివారం మిన్సిపాలిటీ పరిధిలోని మద్యం షాపులు, పెట్రోల్ బ్యాంకులను మున్సిపాలిటీ సిబ్బంది కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని వివిధ రకాల వ్యాపారస్తులు జనవరి 27 నుంచి మార్చి 31లోపే అడ్వాన్స్ ట్రేడ్ లైడెన్స్ తీసుకోవాల్సి ఉండాలని ఇంత వరకు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవడంలో వారు నిర్లక్ష్యం వహించారని తెలిపారు.15 రోజుల క్రితమే వారికి నోటీసులు పంపించడం జరిగిందని అయిన వారిలో స్పందన లేకపోవడంతో వారి షాపుల కొలతలు తీసుకొని ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని తెలియజేయడం జరిగిందన్నారు. ట్రేడ్ లైసెన్స్ ద్వారా మున్సిపాలిటీ ఆదాయం పెరుగుతుందని వచ్చిన వచ్చిన ఆదాయంలో నుంచి మున్సిపాలిటీ కార్మికుల జీతాలు ఇవ్వడం జరుగుతుందని,గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ లాంటి పనులకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలియజేశారు.తాత్కాత్కాలిక వ్యాపారులకు తాత్కాలిక లైసెన్స్,పర్మినెంట్ వ్యాపారులు పర్మినెంట్ లైసెన్స్ తీసుకోవాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. కావున వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ తీసుకుని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సందీప్, శ్రీనివాస్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఉన్నత చదువులే ఉజ్వల భవిష్యత్ కి పునాది

### ప్రత్యేక తరగతులు పెట్టండి

### ప్రతీ సబ్జెక్ట్ లో ప్రతీ విద్యార్థి ప్రతిభ చూపించాలి

### కిచెన్ పరిశుభ్రం గా ఉండాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జూలై 26, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు బాగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్₹ అన్నారు. శనివారం పెంబర్తి లోని మహాత్మ జ్యోతి రావు పూలె బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ,కళాశాల ను శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు ముందుగా ఉపాధ్యాయుల హాజరు ను పరిశీలించి ఎంత మంది హాజరయ్యారు, ఎంత మంది లీవ్ లో ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్ లో ఉండే వంట సరుకులను పరిశీలించారు.గాలి, వెలుతురు వచ్చేలా చూసుకోవాలని, కిచెన్ ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వంట కి ఉపయోగించే ప్రతీ వస్తువు ను ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలన్నారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థుల వద్దకు కలెక్టర్ వెళ్లి వారి అభ్యాసన సామర్థ్యలను పరీక్షించారు .ఎవరికి ఏ సబ్జెక్ట్ అంటే ఇష్టం, ఏది కాస్త ఇబ్బంది గా అనిపిస్తుందని ప్రతీ విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మరింత ఎక్కువ సమయం కేటాయించి ఏ సబ్జెక్ట్ లో వెనుకపడి ఉన్నారో తెలుసుకొని అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులని నిర్వహించాలని ప్రిన్సిపాల్ లలిత కి కలెక్టర్ సూచించారు. బాగా చదువుకుంటేనే కేరిర్ బాగుంటదని, ఒకరి మీద ఆధారపడవలసిన అవసరం రావద్దన్నారు. మీ తల్లిదండ్రులకు ఏ కష్టం లేకుండా చూసుకునే స్థాయి కి ఎదగాలన్నారు. కార్యక్రమం లో డిఈఓ భోజన్న, మహాత్మా జ్యోతి రావు పూలె పాఠశాల , కళాశాల డి సి ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు







## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

లింగాల గణపురం, జూలై 26, మేజర్ న్యూస్ సూర్య: లింగాల గణపురం మండలంలోని బండ్ల గూడెం అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలను పరీక్షించారు అనంతరం రికార్డులను పరిశీలించి నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.పిల్లలకు పౌష్టికాహారాన్ని అందచేయాలని ప్రతి రోజు హాజరైన పిల్లల వివరాలను కూడా రిజిస్టర్లో నమోదు చేయాలని తెలి పారు. ఆహార పదార్థాలను అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించారు.సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నందున చిన్నారులకు కూడా వేడి చేసి చల్లార్చిన త్రాగునీరు ఇవ్వాలన్నారు. పిల్లలను ప్రతిరోజు వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించాలని పేర్కొన్నారు. అశ్రద్ధ తగదని తెలియజేశారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ నిర్మాణాలలో వస్తున్న సాంకేతిక సమస్యలు పరిష్క రించాలని లేనిపక్షంలో తమ దృష్టికి తీసుకు రావాలని జా ప్యం చేయరాదని తెలి పారు. ఇండ్ల నిర్మాణాలు వేగవం తంగా చేపట్టేందుకు అధికా రులు లబ్ధిదారులను ప్రోత్స హించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ అధికారి మత్రు నాయక్ ,ఈడియం గౌతమ్ రెడ్డి , ఇన్చార్జ్ ఎంపీడీవో రఘురా మకృష్ణ, సిడిపిఓ ఇతర అధికారులు పాల్గొన్నారు.







### భారీ వర్షాలతో నిలిచి పోయిన

## బొగ్గు ఉత్పత్తి

### 30 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం



మల్హార్, జూలై 26 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఓసిపిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఓసి పనులు నిలిచిపోయాయి. రోజుకు 6000 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, లక్ష క్యూబిక్ మీటర్ల ఓబి వెలికితీత పనులు సాగుతాయని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఓసీపీలోకి వరద నీరు వచ్చి చేరడంతో మైన్ ఆవరణ మొత్తం బురదమయం కావడంతో వాహనాలు కదలని పరిస్థితి నెలకొందని ఆరు రోజుల పాటు కురుస్తున్న వర్షాలకు 30 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందని ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఐదు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు సైతం నిలిచిపోయినట్లు వెల్లడించారు.

## ఏటూరునాగారంలో అగ్నిమాపక భవన నిర్మాణానికి రెండు కోట్లు

**మేడారంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**



తాడ్వాయి జూలై 26మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా లో మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పరిసరాలలో ఆర్బి గెస్ట్ హౌస్ భవనానికి ఐదు కోట్ల రూపాయలు నిధులు,ఏటూర్ నాగారంలో అగ్నిఅమాపక కేంద్రం భవననికి రెండు కోట్ల నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని పురస్కరించుకొని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూఏజెన్సీ ప్రాంతంలో పలు రంగాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపి నిరంతరం అభివృద్ధి కి కృషి చేస్తున్న పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కు ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కృతజ్ఞతలు,ధన్యవాదములు తెలుపుతు న్నారు. తాడ్వాయి మండల అభివృద్ధికి అహర్నిశలు తోడ్పాటు అందిస్తున్న మంత్రికి తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపీ ఓ సురేష్ కు ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు



టేకుమట్ల జూలై 26 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల ఎంపీవో జి సురేష్ కు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న పి అనిత పదిహేను రోజులు సెలవు పై వెళ్లినందున జిల్లా ప్రజా పరిషత్ కార్య నిర్వహణ అధికారి భూపాలపల్లి వారి ఉత్తర్వులు జారీ చేసినారు. జి సురేష్ ఎం పి ఓ, ఎంపీడీవో గా శనివారం పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ ఎ సి ) స్వీకరించారు.

## బస్సు కారు ఢీ ముగ్గురికి గాయాలు




చిట్యాల, జులై 26 మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తు ఎదురెదురుగా ఆర్టీసీ బస్సు కారు ఢీకొనగా ముగ్గురికి గాయాలైన ఘటన శనివారం మండలం లోని కొత్తపేట గ్రామంలో జరిగింది. శనివారం ఉదయం జమ్మికుంట నుండి భూపాలపల్లికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు టీఎ 02 జెడ్ 0026 మండలంలోని కొత్తపేట బస్టాండు వద్ద గోపాలపూర్ క్రాస్ నుండి షిఫ్ట్ కారు అతి వేగంగా, అజాగ్రతగా వచ్చి బస్సు కుడి వైపున ఢీ కొనడంతో బస్సులో ఉన్న ఒక వ్యక్తి మోకాలికి గాయం కాగా కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలు అయినాయి. కారు డ్రైవర్ గట్టు రఘు నైన్ పాక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పై తగు చట్టారిత చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ బస్ డిపో లో ఆర్టీసీ డ్రైవర్ గోలి జనార్దన్ ఫిర్యాదు చేశారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## పేదలకు చట్టపరమైన సహాయం కొరకే

# లీగల్ ఎయిడ్ క్లినిక్ లు




**ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ**

వరంగల్ లీగల్: జూలై 26: మేజర్ న్యూస్ (సూర్య) : పేదలకు, వెనుకబడిన వర్గాలకు చట్టపరమైన సహాయం అందించడానికి ఉద్దేశించబడినవే లీగల్ ఎయిడ్ క్లినిక్ లని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవ సంస్థ చైర్మన్ వి బి నిర్మల గీతాంబ అన్నారు.వరంగల్ ఎం.జీ.ఎం ఆసుపత్రి లోని డి – అడిక్షన్ సెంటర్ అవుట్ పేషెంట్ విభాగంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను శనివారం ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలోని పేదలు వెనుకబడిన వర్గాలకు సులభంగా అందుబాటులో ఉండే చట్టపరమైన సహాయాన్ని అందించడానికి లీగల్ ఎయిడ్ క్లినిక్లు ఉద్దేశించబడ్డాయన్నారు. ఈ సెంటర్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్లు నిర్వహించే పారా లీగల్ వాలంటీర్ వై.సింధూజ ప్రజలకు న్యాయ సేవలను అందించడంతో పాటు, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారితో, వారి స్నేహితులతో లేదా కుటుంబ సభ్యులతో మా ట్లాడటం, కౌన్సెలింగ్ తదితర ప్రత్యామ్నాయ కార్యకలాపాలను నిర్వహి స్తారని, తద్వారా మత్తు పదార్థాల బారిన పడిన ప్రజలు కొంతమేరకైనా మారతారేమోననిఆశిస్తున్నామన్నారు. న్యాయ సలహా, ప్రత్యుత్తరాలు, దరఖాస్తులు, పిటిషన్లను రూపొందించడంలో సహాయం చేయడం లీగల్ ఎయిడ్ క్లినిక్ యొక్క బాధ్యత అని, ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ కేవలం ప్రతి శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఎటువంటి సమస్యలనైనా ఈ క్లినిక్ లో తెలియపరిచి, న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి,న్యాయమూర్తి ఎం.సాయి కుమార్, ఎం.జీ.ఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషోర్, సైకియాట్రి హెచ్.ఓ.డి. శ్రీనివాస్, ఆర్.ఎం.ఓ అశ్విన్, సైకియాట్రి ఫ్యాకల్టీ మురళీకృష్ణ, చిన్నికృష్ణ, పారా లీగల్ వాలంటీర్ వై.సింధుజ,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ పార్టీ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**ముఖ్య అతిథి భారత కమ్యూనిస్టు ములుగుజిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు**

**సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు**

**సిపిఐరాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు**



వెంకటాపురంనూగూరు జూలై 26 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా మహా సభలను సిపిఐ పార్టీ జిల్లా నాయకులు సమితి సభ్యులు సానుభూతి పరులు శ్రేయోభిలాసులు అభిమానులు పార్టీ ప్రజా సంఘాల నాయకులు ముఖ్య భూమిక పోషించే ఏఐటీయూసీ ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ మహిళా సంఘాలు అంగన్వాడీ మిడ్డే మిల్స్ సెకండ్ ఏఎన్ఎం లు ఎస్టీయు టీచర్స్ యూనియన్ బ్యాంక్ ఉద్యోలు సివిల్ సప్లై భవననిర్మాణ హమాలి వర్క్స్ వివిధ సాపుల్లో పనిచేస్తున్నా కార్మికులు హాస్పిటల్ కార్మికులు అందరూ పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరుతున్నారు ఈ మహాసభలో ప్రస్తుత పరిస్థితులు ఆర్థిక రాజకీయ సమీకరణాల పరిణామా లపై ప్రజా సమస్యలపై చర్చించటం జరుగుతుంది ముఖ్య మైన తీర్మానాలు చేయడం జరుగుతుంది ప్రాజెక్టులు భూసమస్యలు రేషన్ కార్డులు పెంచి ఇవ్వకుండా జాప్యం చేస్తున్న పెంక్షన్లు ఇందిరమ్మ ఇండ్లు నిరుద్యోగ భృతి లేదా ఉద్యో గాలు రహదారులు వాటి పరిస్థితులు ములుగు జిల్లా లో ని వెంకటాపురం మండలంని రాళ్ళవాగు బ్రిడ్జి కూలిన పట్టించుకోకుండా అధి కారుల నిర్లక్ష్యంపై చర్చించి తీర్మానాలు చేయడం జరు గుతుంది రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు రేటు రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు కూలీలకు పనులు దొరకక పస్తులుండే పరిస్థితులు నెలకొన్నాయి వీటి అన్నిటిపై సభలో చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

# మాంటిస్సోరి పాఠశాలలో మాక్ పోలింగ్



కాటారం, జూలై 26, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికలలో కొంతమంది విద్యార్థులు నాయకులుగా నిలబడగా మిగతా విద్యార్థులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మాక్ ఎన్నికల ముఖ్య ఉద్దేశం గురించి మాంటిస్సోరి డైరెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వయస్సు రాకముందే ఎన్నికల భావనను పరిచయం చేయడానికి మాక్ ఎన్నికలు నిర్వహించమన్నారు. ఈ ఎన్నికలలో పాల్గొనే వారికి ప్రజాస్వామ్యం, ప్రభుత్వం పాత్ర పై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. యువ ఓటర్లను భవిష్యత్తులో బ్యాలెట్ వేయడానికి ప్రోత్సహించడంలో ఈ అనుభవం సహాయపడుతుందని అన్నారు. విద్యార్థులకు ఒక ఓటు హక్కు విలువ, ఎన్నికల ప్రక్రియ అభ్యర్థుల పరిచయం, పోలింగ్ కేంద్రం, బ్యాలెట్ పేపర్లు, చేతి వేలు పై శిరచుక్క ఆవశ్యకత, అభ్యర్థుల ప్రచారం, నామినేషన్ దాఖలు, ఓటింగ్ ప్రక్రియ తదితర అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ప్రతి తరగతి నీ ఓటర్లుగా, విద్యార్థులని అభ్యర్థులుగా రూపొందించి. ఓటింగ్ బూతులు ఏర్పాటు చేసి, ఓటింగ్ సరళని అనుకరించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగించారు. మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సునీష్, అసిస్టెంట్ హెచ్ఎం ధాన్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# పెద్దాపూర్ లో మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో సూర్య పుట్టినరోజు వేడుకలు

### స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్, ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

### జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి సుకూర్

వెంకటాపూర్(రామప్ప)జులై 26 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రి సీతక్క తనయుడు కుంజ సూర్య పుట్టినరోజు వేడుకలు శనివారం ములుగు నియోజకవర్గం లోని పెద్దాపూర్ లో జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి సుకూర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండి సుకూర్ ఆధ్వర్యంలో పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్,పరీక్ష ప్యాడ్స్, పెన్నుల, పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత లో భాగంగా మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సుకుర్ వెంట కాంగ్రెస్ పార్టీ పెద్దాపూర్ గ్రామ కమిటి కార్యదర్శి సల్ల రవీందర్, గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మూల స్రవంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నం రవి,రాగుల సోమేష్, మాడుగుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.







# ఏటూరు నాగారం మండల కేంద్రంలో ప్రజలకు ఉపయోగం లేని పెట్రోల్ బంకు

### డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్

ఏటూరునాగారం. జులై 26.మేజర్ న్యూస్ సూర్య: ఏటూర్ నాగరం మండల కేంద్రంలో ఉన్న పెట్రోల్ బంకు వినియోగదారులకు ఉపయోగపడటం లేదని భారత భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నే లాజర్ డిమాండ్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఏటూరు నాగారం రామన్నగూడెం రోడ్డులో మండల కేంద్రంలో చుట్టుపక్కల ఐదు మండలాలు ఉంటాయి వాజేడు వెంకటాపురం మంగపేట తాడ్వాయి ప్రాంతాల ప్రజలు ఏటూరునాగారం కు రెగ్యులర్ గా వస్తుంటారు ప్రజలకు పెట్రోల్ బంకు ఏటూర్ నాగారం లో ఉన్న ఒకరోజు పెట్రోల్ డీజిల్ ఉంటే మల్ల నాలుగు ఐదు రోజులు పెట్రోల్ బంకు లో పెట్రోల్ డీజిల్ ఉండదు ప్రజలు ఎక్కువగా రైతాంగం పొలాలలోకి డిజిల్ గాని బైకులకు పెట్రోల్ గాని ప్రజలు చాలా వినియోగించుకుంటారు కానీ ఏటూరు నగరంలో ఉన్న పెట్రోల్ బంక్ లో డీజిల్ పెట్రోల్ బంకు ఉండదు ఇప్పటికైనా పెట్రోల్ బంక్ యజమాన్యం రెగ్యులర్గా పెట్రోల్ డీజిల్ ఉంటే ప్రజలకు ఉపయోగం లేకపోతే ప్రజలకు అనుగుణంగా వేరే పెట్రోల్ బంక్ నియమించి ప్రజలకు సరిపడా పెట్రోల్ బంకు వినియోగిస్తే ఉపయోగంగా ఉంటారని ఈ సందర్భంగా వారు అధికారులకు తెలియజేశారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ



పర్వతగిరి (జూలై 26 )సూర్య న్యూస్: విద్యార్థినిలకు నిత్యావసర వస్తువులు రోటరీ క్లబ్ వరంగల్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో పర్వతగిరి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 20 మంది తల్లి గాని తండ్రి గాని లేని విద్యార్థులకు సుమారు 85 వేల విలువగల నిత్యాసర వస్తువులను రోటరీ సహకారంతో పంపిణీ చేశారు.దీనిలో భాగంగా విద్యార్థులకు డ్రెస్సులు, యోగ మ్యాట్, స్టడీ చైర్, వాటర్ బాటిల్స్, ఎగ్జామ్ పాడ్స్, డిక్షనరీలు పెన్సిల్ బాక్స్, టార్చ్ లైట్స్, పెన్స్, నోట్ బుక్స్, లగేజ్ బ్యాగ్స్, రైటింగ్ పాడ్స్, టవల్స్ అండ్ కర్ చిప్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కొరకు రోటరీ క్లబ్ వరంగల్ వారు చేస్తున్న విశిష్ట సహకారాన్ని అభినందించారు విద్యార్థినిలు వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఎదగాలని అన్నారు.. విద్యార్థినిలు ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కోవాలని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎంఈఓ గాయపు లింగారెడ్డి గారు, రొటేరియన్ సెక్రటరీ జి ఎల్లారాజు రొటేరియన్ డి నరసింహారావు , రొటేరియన్ శ్రీకాంత్ జిల్లా కాంగ్రెస్ లీడర్ పి అనిల్ రావు , జి జయరాజ్ , పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నజియాసల్మా పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

వర్ధన్నపేట జూలై 26 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు తమ జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని స్ఫూర్తి అధికారి డిడబ్ల్యువో రాజమణి అన్నారు. శనివారం వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు విద్య ఆరోగ్యం నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మాత్రమే మాత్రమే అలవర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు రోగ్యకరమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, పోషకాహార లేబుళ్ళను అర్థం చేసుకోవడం వారి ఆరోగ్యంపై ఆహారం ప్రభావాన్ని గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు బోధించాలి. విద్యార్థులు శారీరక






, మానసిక శ్రేయస్సును కలిగి ఉండాలన్నారు. ఇందులో కీలకమైన అంశం పోషకాహారం. విద్యార్థులు తీసుకునే ఆహారం వారి అభిజ్ఞా సామర్థ్యాలు, ఏకాగ్రత, శక్తి స్థాయిలు మొత్తం శ్రేయస్సును ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుందన్నారు. సమతుల్య మరియు పోషకమైన భోజనం అందుబాటులో ఉన్న విద్యార్థులు మెరుగైన హాజరు రికార్డులు, మెరుగైన పరీక్ష స్కోర్లు , తక్కువ ప్రవర్తనా సమస్యలను కలిగి ఉంటారు. మంచి పోషకాహారం పొందిన మెదడు సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి, సమస్యలను పరిష్కరించడానికి, సృజనాత్మకంగా ఆలోచించడానికి బాగా సన్నద్ధమవుతుందన్నారు. ఆరోగ్యకరమైన మధ్యాహ్న భోజన కార్యక్రమం: వివిధ రకాల పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్లు , తృణధాన్యాలతో కూడిన సమతుల్య ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థులు వర్షాకాలంలో రోడ్డుపై లభించే జంక్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ లను తినకూడదన్నారు. వర్షాకాలంలో అంటూ వ్యాధులు విజయం మంచి అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బరిగల దేవయ్య, మనుజందర్ రెడ్డి, వాణి, అశోక్, కుసుమ కళ్యాణి, కుమారస్వామి, మంజు సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి పాఠశాలలో కార్గిల్ దివాస్ రజితోత్సవ సభ




నడి కూడ జులై 26 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో కార్గిల్ దివాస్ విజయోత్సవ సభను ఘనంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కార్గిల్లో వీరమరణం పొందిన సైనికులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ భారత్ పాకిస్తాన్ మధ్య మే – 1999 జూలైలో కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలో, మరికొన్ని సరిహద్దుల వద్ద జరిగిందనీ ఈ యుద్ధానికి కారణం పాకిస్తాన్ సైనికులు, కాశ్మీరీ తీవ్రవాదులు నియంత్రణ రేఖ దాటి భారత దేశంలోకి చొరబడడం అని,యుద్ధ ప్రారంభదశలో పాకిస్తాన్ ఇది కాశ్మీరీ తిరుగుబాటుదారులు చేస్తున్న యుద్ధంగా పేర్కొన్నప్పటికీ యుద్ధంలో మరణించిన వారి దగ్గర లభించిన ఆధారాలను బట్టి, తర్వాత పాకిస్తాన్ ప్రధానమంత్రి, సైన్యాధిపతులు చేసిన వ్యాఖ్యలను బట్టీ ఇందులో పాకిస్తాన్ సైనిక దళాల హస్తం ఉందని రుజువయ్యిందనీ, నియంత్రణరేఖ దాటి పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రదేశాలను భారత సైన్యం, భారతీయ వాయుసేన సహకారంతో తిరిగి స్వాధీనపరుచుకుందనీ,అంతర్జాతీయంగా వస్తున్న వత్తిడిని తట్టుకోలేక పాకిస్తాన్ సైన్యం వెనుతిరిగిందనీ ,ఎత్తైన పర్వత ప్రాంతాల మీద జరిగిన యుద్ధాలకి ఇది తాజా ఉదాహరణ అని, ఇంత ఎత్తులో యుద్ధం జరగడం వల్ల ఇరు పక్షాలకి ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయనీ అణుబాంబులు కలిగియున్న దేశాల మధ్య జరిగిన యుద్ధాలలో ఇది రెండోది అని అన్నారు.దివాస్ ప్రతి సంవత్సరం జూలై 26న జరుపుకుంటారనీ, 1999లో కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారతదేశం సాధించిన విజయాన్ని పురస్కరించుకుని ఈ రోజును జరుపుకుంటారనీ,ఈ సందర్భంగా, భారత సైనికుల ధైర్యసాహసాలను, త్యాగాలను స్మరించుకుంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకవత్ దేవా,కంచ రాజు కుమార్ అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మి నందిపాటి సంధ్య,నిడిగొండ అక్షయ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్య



చిట్యాల, జూలై 26 మేజర్ న్యూస్: కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని అందుకుతండ గ్రామానికి చెందిన సంఘ దేవేందర్ (25) కు నాలుగు నెలల క్రితం బూజునూరు గ్రామానికి చెందిన కోమలతో వివాహం జరిగింది. పెళ్లయిన రెండు నెలలు నుండి భార్య కోమల వేరే కాపురం పెడదామని దేవేందర్ ను పలు మార్లు ఒత్తిడి చేసేది. దేవేందర్ అన్న సంఘ అజయ్ తన భార్యతో రెండు రోజుల క్రితం కలిసి అత్తమామల ఊరైన సోమనపల్లికి వెళ్ళగా అదే రోజు మృతుడి అత్త లింగాల రాజమ్మ మృతుడి వదిన, మృతుడితో గొడవ పడగా అదే రోజు గడ్డి మందు తాగాడు. చికిత్స నిమిత్తం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా అతని పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యులు ఎంజీఎం కు రిఫర్ చేశారు. దేవేందర్ కుటుంబ సభ్యులు సంతోష్ నర్సింగ్ హోమ్ పరకాలలో చేర్పించి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించదంతో శనివారం మృతి చెందాడు. మృతుడి సోదరుడు సంఘ అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి శ్రవణ్ కుమార్ తెలిపారు.

## కొమ్మాల దేవస్థానంలో శ్రావణ సందడి



గీసుగొండ జులై 26 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రావణ మాసం మొదటి శనివారం సందర్భంగా స్వామివారికి సహస్ర తులసీ దళార్చన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారని,అనంతరం ఆలయంలో అన్న ప్రసాద వితరణ జరిగినట్లు తెలిపారు.కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసచార్యులు,అర్చకులు కాందూరి రామాచార్యులు, విష్ణు పనింద్ర, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు భూపాలపల్లి నియోజకవర్గంలో

# కేటీఆర్ పర్యటన



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూలై 26 మేజర్ న్యూస్: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, నేడు ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటించనున్నారుఈ సందర్భంగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి

**మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేట లో**

**మాజీ సర్పంచ్ విగ్రహావిష్కరణ**

**భూపాలపల్లి, మొగుళ్ళపల్లి, చిట్యాల మండలాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం**

**కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న గండ్ర దంపతులు**

**పర్యటన విజయవంతం చేయాలని విజ్ఞప్తి**

దంపతుల ఆధ్వర్యంలో పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా వారు కేటీఆర్ పర్యటన వివరాలను వెల్లడించారు.ఉదయం:11:30 కి మొగుళ్ళపల్లి మండలం, ఇస్సిపేట గ్రామంలో మాజీ సర్పంచ్ కొడారి కొమురయ్య, విగ్రహ ఆవిష్కరణ.మధ్యాహ్నం12 గంటలకు మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్స్ లో కార్యకర్తల సమావేశం లో పాల్గొంటారని మధ్యాహ్నం భోజన విరామం అనంతరం మొగుళ్ళపల్లి, నవాబుపేట, చిట్యాల,జడలపేట,ఒడితల, దూత్ పల్లి ఎస్ ఎం కొత్తపల్లి, మోరంచపల్లి,చెల్పూర్ మీదుగా భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం చేరుకుంటారని మధ్యాహ్నం02 గంటలకు భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం లో పాల్గొంటారని ఎమ్మెల్యే గండ్ర దంపతులు తెలిపారు నియోజకవర్గం నుండి నాయకులు ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.





## ప్రకృతి వ్యవసాయంతో సాగు ఖర్చులు తగ్గించవచ్చు

తాడ్వాయి జూలై 26మేజర్ న్యూస్ సూర్య : ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని వ్యవసాయ శాఖ అధికారి కుమార్ యాదవ్ అన్నారు.శనివారం పంబాపూరు గ్రామంలో వెలుగు రేఖ ఎన్జీవో ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ద్వారా ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకొని నేల యొక్క సారాన్ని కాపాడుకోవచ్చని అలాగే ప్రకృతి వ్యవసాయం చేసి క్రిమిసంహారక మందులు వాడకం తగ్గించి ముందు తరాల వారికి మంచి భవిష్యత్తు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తి రామస్వామి,వెలుగు రేఖ ఎన్జీవో సీఈవో రజిత,ట్రైనర్ సాంబయ్య, ఏ ఈ ఓ లు దుర్గాప్రసాద్,రాజుకుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.





**తాళ్ళపెల్లి అశోక్ బాబు కుటుంబానికి**

## ఆర్థిక సాయం

స్టేషన్ ఘనపూర్,జూలై 26,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం పాముసూర్ గ్రామానికి చెందిన తాళ్ళపెల్లి అశోక్ బాబు కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తూ తాటి చెట్టుపై నుంచి కింద పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు.ఈ సందర్భంగా బాధితుని కుమారుడు తాళ్ళపెల్లి నరేందర్ ను అతని మిత్రులు శనివారం పరామర్శించి రూ 6,500 ల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వంగ శ్రీనివాస్,గట్టు నవీన్, బత్తిని రాజు(ఒగ్గయ్య),బండ రాజేందర్,బత్తిని చిన్న,పొన్న అమర్,కోట వాసు,బత్తిని సుధాకర్,తాళ్ళపెల్లి అబ్బాస్, కోట కిరణ్, చెరుకు స్వామి,తాళ్ళపెల్లి ప్రేమ్, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు చివరి తేదీ ఈ నెల 31 మాత్రమే

స్టేషన్ ఘనపూర్,జులై 26,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని నూతనంగా ప్రారంభమైనప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పించే దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) చివరి అవకాశంగా మరొక అవకాశాన్ని ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణత కలిగి డిగ్రీలో ప్రవేశం తీసుకొని వారికి చివరి అవకాశం కల్పిస్తున్నారని ఈనెల 26 నుండి 31 వరకు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. వచ్చే నెల 3 తారీకున సీట్ల భర్తీ ఉంటుందని, 6 తేదీ వరకు విద్యార్థులు కళాశాలలో రిపోర్ట్ చేయాలని తెలిపారు. దోస్త్ నమోదు ప్రక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తితే కళాశాలలో దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్.కె. నవీనరాణిని సంప్రదించాలని పేర్కొన్నారు. కళాశాల సహాయక కేంద్రంలో దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుందన్నారు. డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ కొరకు విద్యార్థుల ఆధార్ కార్డు నెంబర్ వారి మొబైల్ నెంబరుకు అనుసంధానం చేసుకొని ఉండాలన్నారు. దోస్త్ రిజిస్ట్రేషన్ కొరకు పదవ తరగతి మెమో, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం హాల్ టికెట్ నెంబర్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రము 01.04.2025 తేదీ తర్వాత తీసుకొని ఉండాలని తెలిపారు. మూడవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాసుపోర్టు సైజ్ ఫోటో వెంట తీసుకొని రావాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## పొదెం మధుచంద్ర జన్మదిన వేడుకలు



వెంకటాపురంనూగూరు జులై 26 సూర్య మేజర్ న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోదెం వీరయ్య కుమారుడు పొదెం మధుచంద్ర కి ములుగు జిల్లా వెంకటాపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కాంగ్రెస్ నాయకులు. గార్లపాటి రవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుందర్రావు( మాస్టర్ ) మధుకూరి ప్రసాద్ చిట్టెం వాసు ఎస్సీ సెల్ డివిజన్ చైర్మన్ రావుల నాని మార్కెట్ డైరెక్టర్ యాలం సాయి కొండ గొర్ల నాగేశ్వరరావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిమల్ల దేవ యాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశమే ప్రపంచానికి ఆదర్శం

**కార్గిల్ దివస్ విజయం మన సైనికుల వీరోచిత పోరాట ఫలితమే**

**ఆపరేషన్ సింధూర్ భారతీయ మహిళా సైనికులు సాధించిన ఘన విజయం**

**- మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత**




**- ఆత్మకూరు జూలై 26, మేజర్ న్యూస్ (సూర్య):**
భారతదేశం అంటే చిన్న చూపు చూసే దేశాలకు నేడు ప్రపంచ దేశాలకు భారతదేశం ఆదర్శంగా నిలుస్తుందని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో కార్గిల్ దివస్ సందర్భంగా ఎన్ సి సి విద్యార్థులు ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. అమరవీరులను స్మరించుకుంటూ పాటలు పాడుతూ నృత్యాలు చేసి రకరకాల స్కిట్లను నిర్వహిస్తూ దేశభక్తిని ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత మాట్లాడుతూ కాశ్మీర్ లోభారత సైనికులు వీరోచితంగా పోరాడిన పోరాట ఫలితమే కార్గిల్ దివస్ యొక్క విజయమని కొనియాడారు. దాని ప్రాముఖ్యతను భారతదేశం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్, మహిళలు సాధించిన ఘనవిజయమని కొని ఆడారు విద్యార్థులు ఎన్సిసి విద్యార్థులు భారతదేశం కోసం ఆర్మీలో చేరి దేశ సేవ చేయాలన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశంతో స్నేహం చేయాలని ఉత్సాహం చూపుతున్నాయని ఇక్కడి నుంచే ప్రపంచ దేశాలకు మేధావులను అందించిన ఘనత భారతదేశంన కె దక్కుతుందన్నారు. భారతదేశంలో పుట్టడం ఎంతో గర్వకారణం అని అన్నారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రకళ, కవితా రాణి,ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




## గ్రంథాలయం నిర్వహణపై ఉపాధ్యాయులకు శిక్షణ...

**కేసముద్రం, జూలై 26:**
మున్సిపల్ పరిధిలోని కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో జూలై 25,26 తేదీలలో జడ్పీహెచ్ఎస్ కేసముద్రం విలేజ్ కాంప్లెక్స్, జడ్పీహెచ్ఎస్ కేసముద్రం స్టేషన్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యా యులకు పాఠశాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం, గ్రంథాలయాల నిర్వహణ, పాఠశాలలో గ్రంథాలయ పఠన కార్యక్రమాలను నిర్వహించడం, విద్యార్థులలో పఠనంపై ఆసక్తిని కలిగించడం తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి, ఇనుగుర్తి మండల విద్యాశాఖాధికారి జంగా రూపారాణి,జడ్పీహెచ్ఎస్ కేసముద్రం విలేజ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు చీకటి వెంకట్రాంనర్సయ్య,జెడ్పి హెచ్ ఎస్ కేసముద్రం స్టేషన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, ఆర్పీలుగా ఎం.సురేష్ నాయుడు,వి. భాస్కరరావు, రాజ్ కుమార్, సి.ఆర్.పి.లు సుల్తానా, స్వాతి, సరిత, నాగవాణి పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో... పఠన నైపుణ్యాన్ని పెంపొందించాలి

## మండల విద్యాధికారి,గుమ్మడి లక్ష్మి నారాయణ

**కొత్తగూడ జూలై 26 (మేజర్ న్యూస్ (సూర్య)**
ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థుల్లో పఠన నైపుణ్యం పెంపొందించాలని కొత్తగూడ విద్యాధికారి గుమ్మడి లక్ష్మి నారాయణ అన్నారు. ఎం పి పి ఎస్,కొత్తగూడఎం.పి.యు.పి.ఎస్ పాఠశాలలో రెండవ రోజు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు రోజువారీ తరగతులకు బదులుగా రోజులో ఒక పీరియడ్ తప్పనిసరిగా పిల్లలను గ్రంథాలయ పుస్తకాలకు చదివేలా అలవాటు చేయాలన్నారు. ఇందుకోసం.. ప్రభుత్వం.. ప్రత్యేకంగా గ్రంథాలయం పుస్తకాలు పంపిణి చేసిందన్నారు. కాబట్టి.ఈ కాలం విద్యార్థులు. అధిక సమయం సామజిక మాధ్యమాలకు బానిసలుగా అవుతున్నారు. వాటి నుండి దూరం చేసేందుకు. పుస్తక పఠనం వైపు. ఆకర్షితులను చేసేందుకు.ఈ గ్రంథాలయాలు దోహద పడుతా యన్నారు. అదేవిదంగా. ప్రతి పాఠశాలలో,విద్యార్థుల ముఖ హాజరు (ఎఫ్.ఆర్.ఎస్) ప్రతి రోజు ఉదయం 10 గంటలకల్లా తప్పనిసరిగాతీసుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు. ప్రతిదీ వెంటనే ఆన్లైన్ చేయాలన్నారు. కార్యక్రమంలో బత్తులపల్లి కాంప్లెక్స్ హెచ్.ఎమ్ సరియా, స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు లలిత, ఆర్. పి లు రాము, బాబురావు, కృష్ణ, సంపత్ కుమార్, డి.ఆర్.పి బొమ్మెర రమేష్, సీ ఆర్పీలు ఉపేందర్, వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## విద్యతోనే ఉన్నత శిఖరాలు

# అధిరోహించాలి

### లయన్ డాక్టర్ బి. వీరన్న.

**మహబూబాబాద్ జులై 26 మేజర్ న్యూస్ (సూర్య)**
విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించి, సామాజికాభివృద్ధికి దోహదపడాలని మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి.వీరన్న అన్నారు. శనివారం మానుకోటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు బవిరిశెట్టి నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన సామాజిక కార్యక్రమానికి పాఠశాల హెచ్ ఎం ఏ. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వీరన్న మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ పాఠశాలలో గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. శనివారం తమ సభ్యులు నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థినులకు మధ్యాహ్నం భోజనం చేసేందుకు వీలుగా ప్లేట్లు, గ్లాసులు అందజేశామని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు, గురువుల నమ్మకం వమ్ము చేయకుండా కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఉన్నత చదువుల వల్ల సమాజంలో మార్పు తీసుకురావడమే కాకుండా తమ బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పించాలని అన్నారు. ప్రభుత్వంతో పాటు లయన్స్ క్లబ్ లాంటి సంస్థలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు కోసం లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు మద్దెర్ల రమేశ్, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా లయన్స్ క్లబ్ సభ్యులు చౌడవరపు సుధాకర్ గెలుపొందిన విద్యార్థినులకు నగదు బహుమతులు అందజేశారు. హెచ్ఎం ఏ. వెంకటేశ్వర్లు, టీచర్ డోలి గిరిజ, క్లబ్ సీనియర్ సభ్యులు ప్రొఫెసర్ ఎర్రంరెడ్డి రంగారెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పరకాల రవీందర్ రెడ్డి, కోశాధికారి కొండపల్లి కరుణాకర్ రెడ్డి, సీనియర్ బాధ్యులు పీ.వీ. ప్రసాద్. చౌడవరపు సుధాకర్, మాలె కాశీనాథ్, పాఠశాల టీచర్లు శ్రీవాణి, రంజాన్ అలీ, సంజీవ, వపద్మావతి, వీణా, సునీత తదితరులు పాల్గొన్నారు.






# క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు సహకరించాలి

**మాధాపురంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం**



**దేవరుప్పుల జూలై 26 మేజర్ న్యూస్ (సూర్య):**
జనగామ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు శనివారం దేవరుప్పుల మండలంలోని మాదాపురం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టీబీ వైద్య పరీక్షలు ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసిన మెడికల్ ఆఫీసర్ రవితేజ, డాక్టర్ స్ఫూర్తి స్పందన, ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు టీబీ పేషంట్స్ కు న్యూట్రిషన్ కిట్లు, పండ్లు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వర్రే సతీష్ చీలుకాని శ్రీను భూక్యా శ్రీను సూపర్వైజర్ దయామని ఏఎన్ఎం పావని కోమల ఆశా వర్కర్లు సునీత రోజా ఉపేంద్ర కళ్యాణి ఉమా వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల దృశ్య పార్టీబలోపేతానికి కృషి చేస్తా

**బిజెపి మండలప్రధాన కార్యదర్శి యుగంధర్**



**నెల్లికుదురుజులై26మేజర్ న్యూస్(సూర్య)**
రాబోయే స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని భారతీయజనతాపార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మండల ప్రధానకార్యదర్శి జాటోతు యుగంధర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోబిజెపి ప్రధాన కార్యదర్శి యుగంధర్ మాట్లాడుతూ పార్టీ మనోపేదానికి కృషి చేస్తూ రాబోయే ఎన్నికలలో ప్రధాని నరేంద్ర మోడీ అమలుపరిచే పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూబిజెపి పార్టీవిజయం సాధించేలా కృషి చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతోబాధ్యత ఇచ్చినందుకు తగిన న్యాయం చేస్తానని అన్నారు.ప్రధాన కార్యదర్శిగా బాధ్యత ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు,మండల ప్రబారిచల్పూరివెంకన్న, మండల అధ్యక్షులు చందురాజుయాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# శుభవార్త చెప్పిన టిజిఎస్ఆర్టీసీ

**జనగామ టౌన్ జూలై 26 మేజర్ న్యూస్ సూర్య**
శ్రావణమాసం ప్రారంభమైన సందర్బంగా పెళ్లిళ్లకు మరియు ఇతర శుభాకార్యాలకు అద్దె బస్సులు కావాలనుకునే వారికి టీజీఎస్ఆర్టీసీ బివోసి పై బస్సులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు శుభవార్త తెలిపారు. ఈ అవకాశాన్ని జనగామ డిపో పరిధిలో ఉన్న పట్టణ, గ్రామాల ప్రజలు పెళ్లిళ్లకు ఇతర శుభాకార్యాలకు మేము కల్పిస్తున్న ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకొని మన ప్రజా రవాణా సంస్థ ఆదాయాన్ని పెంచేందుకు ముందుకు రావాలని కోరుచున్నాము.ఆసక్తి గలవారు బస్ బుకింగ్ కొరకు 7382852933, 9948164847 నంబర్ల కి సంప్రదించగలరు.




# లయన్స్ సేవలు విస్తృతం చేస్తాం



## లయన్ డాక్టర్ బి. వీరన్న.

**మహబూబాబాద్ జులై 26 మేజర్ న్యూస్ (సూర్య)**
లయన్స్ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలు అన్ని వర్గాలకు విస్తృతం చేస్తామని మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక లయన్స్ క్లబ్ భవన్ లో డా "వీరన్న అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో వీరన్న మాట్లాడుతూ నూతన కమిటీ మొదటి సమావేశం నాటికి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. భవిష్యత్తులో కూడా క్లబ్ క్యాలెండర్ కార్యక్రమాలతో పాటు,ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. క్లబ్ సభ్యుల సహకారంతో సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని పేర్కొన్నారు. హెూమ్ క్లబ్ నుంచి ప్రాతినిధ్యం వహించి ఎన్నో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన రీజియన్ చైర్మన్ రామసహాయం వెంకట్ రెడ్డి, జోన్ చైర్మన్ రావుల రవిచందర్ రెడ్డి, ఫాస్ట్ ట్రెజరర్ అనుమాల సిద్దార్థ్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, ట్రెజరర్ కొండపల్లి కరుణాకర్ రెడ్డి, సీనియర్ సభ్యులు డాక్టర్ వి. జగన్మోహన్ రావు, పి.వీ, బి. నెహ్రూ రాథోడ్, టీ. కుమారస్వామి, పీ. లక్ష్మీనారాయణ, పరకాల శ్రీనివాస్ రెడ్డి, నూకల నర్సింహారెడ్డి, ఎర్రంరెడ్డి రంగారెడ్డి, అనుమాల వెంకటేశ్వర్లు, చాపల రంజిత్ రెడ్డి, రమ. చంద్రశేఖర్, ఇంద్రసేనారెడ్డి, నవాబ్.సాదుల సురేష్ బాబు, బండి రాంచంద్రారెడ్డి, ఏకాంబరం, డాక్టర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు యూరియా విక్రయిస్తే

# కఠిన చర్యలు

**-అవసరానికి మించి యూరియా వాడకం.**
**-నిల్వచేయడం చేయకూడదు.**
**-వ్యవసాయ అధికారి రాంజీ.**

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 26.**
బయ్యారం మండలంలోనీ రైతులు యూరియా వాడకంలో మెలుకువలు పాటించాలనీ,అనవసర యూరియా నిల్వలు చేసుకోకూడదు మండలంలోని అన్ని షాపులలో, పాక్స్ సెంటర్లలో సరిపడ యూరియా నిల్వలు ఉన్నాయనీ రైతులు గమనించగలనీ వ్యవసాయ అధికారి రాంజీ అన్నారు.ఎవరైనా కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.రైతులు కూడా తమ అవసరానికి అనుగుణంగా యూరియా స్వయంగా ఆధార్ కార్డుతో బయోమెట్రిక్ పద్దతిలో మాత్రమే కొనుగోలు చేసుకోవాలన్నారు.దీనిలో భాగంగా బయ్యారం మండలంలో శనివారం కొత్తపేటలోని దివ్య ఫర్టిలైజర్, సాయిబాబా ట్రేడర్స్, మదీనా షాప్స్,రామచంద్రపురంలోని సన ట్రేడర్,శ్రీ రామ ఫర్టిలైజర్స్,పాక్స్ బయ్యారం 6 షాపులను తనిఖీ చేశారు.ఎరువుల షాపుల యజమానులందరికి స్టాక్ బోర్డు,బిల్ బుక్స్, ఈపాస్ మిషన్,అన్ని సరిగా మైటెన్ చేసుకోవాలని రైతులందరికి యూరియా బయోమెట్రిక్ పద్దతిలో మాత్రమే అమ్మకాలు జరపాలని సూచించారు.



# బీఆర్ఎస్వి రాష్ట్ర సదస్సులో పాల్గొన్న బీఆర్ఎస్వి నాయకులు

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మండలాల తరలిన బీఆర్ఎస్వి నాయకులు



**దేవరుప్పుల జూలై 26 మేజర్ న్యూస్ (సూర్య):** హైదరాబాద్ మల్లాపూర్ లో గల వివిఎన్ఆర్ గార్డెన్ లో శనివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వి తెలంగాణ రాష్ట్ర సదస్సుకు రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అధ్వర్యంలో పాలకుర్తి యోజకవర్గంలోని ఆరు మండలాలు, పాలకుర్తి, తొర్రూరు, దేవరుప్పుల, రాయపర్తి, కొడకండ్ల, పెద్దవంగర మండలాల బీఆర్ఎస్వి నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సదస్సులో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు పాల్గొని కాళేశ్వరం, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి కాళేశ్వరం, బనకచర్ల వల్ల లాభనష్టాలను విద్యార్థి విభాగం నేతలకు వివరించిన కేటీఆర్, తన్నీరు హరీష్ రావు. ఈ సదస్సులో పాల్గొన్నటానికి వచ్చిన నియోజకవర్గ బీఆర్ఎస్వి నాయకులకు జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్, పల్లా సుందర్ రాంరెడ్డి లు కలిసి భోజనం చేసి, టి తాగి వారితో మాటమంతి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేల్పుకొండ వెంకటేష్ బీఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ వడ్లకొండ వినయ్ బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శులు సుధీర్ రాజ్ కుమార్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేశగాని సతీష్ గుండె రమేష్ దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు భానోత నవీన్ నాయక్ బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు పందెనబోయిన మధు పోశాల పవన్ రాహుల్ నాయక్ సింహాద్రి సిరాజ్ అనుదీప్ మహేష్ రాంబాబు యాకూబ్ పాషా శ్రీకాంత్ అరుణ్ జగన్ పరుషరాం తండా ఉపేందర్ ప్రవీణ్ శివ కుమార్ సాయి సన్ని గణేష్ నరేష్ ప్రదీప్ శేఖర్ సతీష్ వేణు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

## ఫర్టిలైజర్ షాపు యజమానులకు హెచ్చరించిన ఎస్సై



**తరిగొప్పుల జులై 26 మేజర్ న్యూస్ సూర్య**

నకిలీ విత్తనాలు లేదా ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి మరియు వ్యవసాయ శాఖ అధికారులు అన్నారు తరిగొప్పుల మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా వారు స్టాక్ రిజిస్టర్ బిల్లుబుక్కులు ఫర్టిలైజర్ సంబంధించిన ఇతర రికార్డులను పరిశీలించారు ఎవరైనా ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఏ ఇతర ఎరువులైన ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధర అమ్మిన ఎరువుల కొరత సృష్టించిన నకిలీ విత్తనాలు అమ్మిన వ్యవసాయ మరియు పోలీస్ అధికారులకు సమాచారాన్ని అందించాలని వారు సూచించారు వారి పేరును గోప్యంగా ఉంచుదామన్నారు రైతులకు యూరియా మరియు డిఏపి ఎరువులను రైతులకు అందుబాటులో ఉండేలాగా ఫర్టిలైజర్ షాప్ వారికి సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఏవో మనోహిత్ విక్రమ్ రావు ఏఈఓ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ...

## కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు..



**కేసముద్రం, జూలై 26:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు కేసముద్రం మున్సిపల్ కేంద్రానికి చెందిన లబ్ధిదారుడు తోట సుధాకర్ శనివారం తన ఇంటి నిర్మాణ పనులకు చేపట్టిన భూమి పూజ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో హాజరై భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మహ బూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, అల్లం వెంకటేశ్వర్లు,కన్న యాకయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోలేపాక నాగరాజు, తరాల సుధాకర్,బధ్య నాయక్, బాలు నాయక్, జల్లంపల్లి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్స్ ఎండీ ఆయూబ్ ఖాన్, చింత కుంట్ల యాదగిరి, తోట మధుసూదన్, దామరకొండ ప్రవీణ్, భూమటి పురుషోత్తం రావు,మహమ్మద్ నవాజ్ అహ్మద్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,అల్లం నిరంజన్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ ఎండి రఫీ,తోట సుధాకర్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తోట అఖిల్,పరకాల కుమార్, ఎండీ రఫీ, ఎండీ సమీర్,యశ్వంత్,ప్రభు, బాలుమోహన్, ఏడు నూతల విజేందర్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలి



**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి.జులై 26):-**

బోన కొల్లూరు గ్రామం బచ్చన్నపేట మండల క్లస్టర్ ఇంచార్జ్ లు ధర్మపురి శ్రీనివాస్ ఉడుగుల నర్సింహులు బెజ్జాల నవీన్ గుప్తా యాకూబ్ పాషా క్లస్టర్ ఇన్చార్జిలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పార్టీకి పనిచేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్దే ధ్యేయంగా దూసుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మీటింగ్ హాల్ నిర్మాణానికి భూమిపూజ



**దేవరుప్పుల జూలై 26 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మీటింగ్ హాల్ ను మంజూరు చేయించిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు సూచనల మేరకు శనివారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మీటింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్దే ధ్యేయంగా ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి ఏఈ మహేష్ మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల ఉప్పలయ్య ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేశ్ దౌపాటి నర్సయ్య తోటకూరి వెంకన్న ప్రభాకర్ రేగటి సోమన్న నీలారపు మహేష్ నాయకులు యూత్ నాయకులు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుల అరెస్ట్

## వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి తిరుపతిరావు..



**కేసముద్రం, జూలై 26:** కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామంలో ఇటీవల హత్యకు గురైన కంకల ఉప్పలయ్య కేసులో మృతుని సొంత బావమరిది కొనకొండ మల్లేష్, మల్లేష్ భార్య ఉమ లను శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు మహబూబా డి.ఎస్.పి తిరుపతిరావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు మల్లేష్ తండ్రి పేరు మీద ఉన్న మూడు ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమిని నిందితుడికి తెలియ కుండానే తన సొంత బావ అయిన ఉప్పలయ్య తన పేరు, తన భార్య పేరు మీద, నిందితుడి అక్కల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఇట్టి విషయంలో తరచూ వాళ్ళ మధ్య గొడవలు జరుగుతున్నాయి. గొడవలు దృష్టిలో పెట్టుకొని నిందితుడు మల్లేష్ అతని భార్య ఉమా ఇద్దరు కలిసి ఉప్పలయ్యను హత్య చేయాలని పథకం పన్ని జూలై 23వ తేదీన గ్రామ శివారులో గొర్రెలను మేపుతున్న ఉప్పలయ్య వద్దకు వెళ్లి తమ వెంట తెచ్చుకున్న స్టీల్ రాడ్, కత్తి ,సలాకులతో ఉప్పలయ్య తలమీద బలంగా కొట్టగా ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఉప్పలయ్య మృతి చెందాడని నిర్ధారించుకున్న వారు తమ ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఊరి చివరన ఉన్న ఓ గడ్డివాములో మారణా యుధాలు దాచి వరంగల్ వైపు పారిపోయారు. తమ గొడ్డు గోదాను చూసు కోవడానికి శనివారం ఉప్పరపల్లి లోని వారి ఇంటికి వెళుతుండగా ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద వారిద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుండి ద్విచక్ర వాహనం ,ఫోన్, స్టీల్ రాడ్, కత్తి ,ఇనపచువ్వ ను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తిరుపతిరావు తెలిపారు. ఇట్టి కేసులో నిందితులను సకాలంలో పట్టుకున్న మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ఐ నరేష్, ఎస్ ఐ కరుణాకర్,ఎస్ఐ రవి కిరణ్ ,ఎస్ఐ దీపిక తోపాటు కేసముద్రం పోలీస్ సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ అభినందించినట్లు డీఎస్పీ తిరుపతిరావు తెలిపారు.

## తాహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రెవిన్యూ అడిషనల్ కలెక్టర్.



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 26.** మండలంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని శనివారం మహబూబాబాద్ జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బందికి తగు సూచనలు అందించారు. గతంలో మండల పరిధిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధించిన బాధితులకు నోటీసులు ఆన్లైన్ పోర్టర్ల లో నమోదు చేయాలని, కార్యాలయంలో సిబ్బంది త్వరితగతిన పనులు చేయాలని,సిబ్బంది అలసత్వం ప్రదర్శించరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ నాగరాజు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు సందీప్, ఉపేందర్,జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడికి విప్ రాంచంద్రునాయక్ చేయూత

### - దాత ఉపేందర్ రెడ్డి సహకారంతో రూ.1.40లక్షల ట్రై ఈ స్కూటీ అందజేత



**మరిపెడ,జూలై 26,మేజర్ న్యూస్(సూర్య):** విద్యుత్ ప్రమాదంలో కాళ్లు,ఒక చేయి శాశ్వతంగా పోగొట్టుకున్న వికలాంగుడికి డిప్యూటీ స్పీకర్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ చేయూతనందించారు. సూర్యపేట జిల్లా నూతన్ కల్ మండలం బికుమళ్ల గ్రామానికి చెందిన రామసహాయం ఉపేందర్ రెడ్డి,ఆయన కుమారులు ప్రవాస భారతీయులు రామసహాయం ప్రవీణ్ కుమార్,రామసహాయం నవీన్ కుమార్,సోదరుడి కుమారులు రామసహాయం సతీష్ రెడ్డి,రామసహాయం హరీష్ రెడ్డిల సహకారంతో వికలాందు ఎండీ.హఫీజ్ కు రూ. 1.50లక్షల విలువ చేసే ఎలక్ట్రిక్ ట్రై స్కూటీ శనివారం అందించారు. ఈ సందర్భంగా వికలాంగుడికి ఆపన్న హస్తం అందించిన దాతలకు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అభినందనలు తెలిపారు. గతంలో వెల్డింగ్ షాపులో పని చేసే హఫీస్ విద్యుత్ ప్రమాదంలో కాళ్లు చేయి పోగొట్టుకున్న విషయం తెలుసుకుని బాధపడ్డానని, తన ట్రాక్టర్ కు మరమ్మతుల కోసం హఫీస్ వద్దకు వస్తూ ఉండే వారని ఉపేందర్ రెడ్డి తెలిపారు. హఫీస్ కు ప్రమాదం జరిగిన సమయంలో అమెరికాలో ఉండగా వచ్చాకా తన, సోదరుడి కుమారుల సహకారంతో హఫీస్కు స్కూటీ అందించినట్లు దాత ఉపేందర్ రెడ్డి తెలిపారు. వారి వెంట కప్పల కంట్లం, కాంగ్రెస్ నాయకులున్నారు.

# రాష్ట్ర సదస్సు కు తరలిన బి ఆర్ ఎస్ వి శ్రేణులు.

**కురవి జూలై 26, మేజర్ న్యూస్ (సూర్య):**



హైదరాబాద్ ఉప్పల్లోని మల్లాపూర్ వి ఎన్ అర్.గార్డెన్స్ లో బీఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి విద్యార్థి సదస్సు శనివారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ , బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ఆదేశాల మేరకు డోర్నకల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ వి శ్రేణులు తరలివెళ్ళాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ బయలుదేరిన వాహనాన్ని ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు గుగులోతు రవినాయక్ కురవి మండల యూత్ అధ్యక్షులు బానోత్ రమేష్, బి ఆర్ ఎస్ వి నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి బానోత్ గణేష్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల సందీప్,సోషల్ మీడియా కురవిమండల అధ్యక్షులు మాలోత్ సూర్య, సోషల్ మీడియా చిన్నగుడురు మండల అధ్యక్షులు బాదావత్ సురేష్ సీరోల్ మండల సోషల్ మీడియా నాయకులు పేర్ల గణేష్,గుగులోతు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జనగామ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్



**జనగామ జిల్లా.సూర్య ప్రతినిధి. జులై 26):-**

బీజేవైఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహా రెడ్డి అధ్యక్షాతన కార్గిల్ విజయ్ దివాస్ పురస్కరించుకొని సెమినార్ నిర్వహించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేవైఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు రిటైర్డ్ ఆర్మీ కల్నల్ డా బిక్షపతి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్(కార్గిల్ విజయ్ దివాస్)ను జరుపుకుంటుందాని అన్నారు, భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలకు, ధైర్యానికి, త్యాగాలకు దేశం మొత్తం నివాళులర్పిస్తుందాని ఈ రోజున మన జాతి గౌరవం కోసం పోరాడిన వీరులకు నివాళులు అర్పిస్తూ కార్గిల్ విజయం ప్రాముఖ్యతను, యుద్ధాన్ని ఆవిష్కరించిన సంఘటనలను ప్రతిబింబిద్దాని ఈ సందర్బంగా తెలిపారు,ఆనాటి పరిస్థితులను వివరిస్తూ జమ్మూ, కాశ్మీర్‌లోని కార్గిల్ జిల్లాలో భారత నియంత్రణలో ఉన్న భూభాగంలోకి పాకిస్తానీ దళాల చొరబాటు కార్గిల్ యుద్ధాన్ని తీవ్రతరం చేసిన 1999 వేసవి అది. శత్రు దళాల దాడికి ప్రతీకారంగా, చొరబాటుదారులను వెనక్కి నెట్టి, వ్యూహాత్మక స్థానాలను తిరిగి పొందేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్ ' ప్రారంభించిందాని. దాదాపు 3 నెలల యుద్ధం తర్వాత జూలై 26, 1999 నాటికి భారత బలగాలు కార్గిల్ సెక్టార్ నుండి చొరబాటుదారులను విజయవంతంగా తరిమికొట్టాయని అప్పటి నుండి మన సైనికుల త్యాగాలను పురస్కరించుకుని భారతదేశం ఈ కార్యక్రమాన్ని 'కార్గిల్ విజయ్ దివస్'గా జరుపుకుంటోందాని వక్తలు తెలిపారు, అంతేకాకుండా కార్గిల్ వీరుల త్యాగలను మరియు ధీరత్వాన్ని దేశం, దేశ ప్రజలు స్మరించుకుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు, ఈ యొక్క కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు విజయ్, దడిగే రవి, చింతకింది సంతోష్, ఊళ్లేంగుల రాజు, రాఫ్తార్ సింగ్, శ్రీకాంత్, పవన్, చందు తదితరులు పాల్గొన్నారు,

## బాలల గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి..

**కేసముద్రం,జులై 26:**

ప్రతి పాఠశాలలో బాలల గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. శనివారం తాళ్ళపూసపల్లి జడ్పీ హైస్కూల్ లో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు నిర్వహించిన స్కూల్ కాంప్లెక్ సమావేశాన్ని ఎంఈఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పఠన నైపుణ్యాలు మెరుగు పడుటకు గ్రంథాలయాలు దోహదపడతాయని అన్నారు.తాళ్ళపూసపల్లి స్కూల్ కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ...పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. రిసోర్స్ పర్సన్ వట్నాల సత్యనారాయణ ఉపాధ్యాయులకు గ్రంథాలయ ఏర్పాటు ఉపాధ్యాయుల పాత్ర, బాలల గ్రంథాలయాల కమిటీ తదితర విషయాలు వివరించారు. సెక్రటరీ గోపాల శ్రీధర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు గ్రంథాలయాల ఏర్పాటు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ నేరెళ్ల పద్మ, ఉపాధ్యాయులు రత్నమాల,ఉల్లి దీపిక, ప్రభాకర్, జెల్ల రాజు, శ్రీనివాస్, రణదీప్ తదితరులు పాల్గొన్నారు.



## డఫోడిల్స్ పాఠశాలలో కార్గిల్

# విజయ్ దివస్ వేడుకలు

### జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం

### డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్

### ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యక కార్యక్రమం



**నర్సంపేట జులై 26మేజర్ (న్యూస్ )సూర్య**

జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.శనివారం నర్సంపేట డోఫోడిల్స్ పాఠశాలలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీరజవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు చేర్మెన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా అమర జవాన్లకు నివాళులు అర్పించి ఈ సందర్బంగా చింతల నరేందర్ మాట్లాడుతూ...కార్గిల్ యుద్ధం మన భారత సైనికుల అసాధారణ ధైర్యానికి చిహ్నమని.దేశాన్ని కాపాడేందుకు వారు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని.ఈ విజయ్ దివస్ అంటే కేవలం ఓ యుద్ధ జయమే కాదు%శా% అది దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం.యువతలో దేశ ప్రేమ, కర్తవ్య భావన పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు కీలకమని వివరించారు.విద్యార్థులందరికి కార్గిల్ యుద్ధ నేపథ్యం, సైనికుల ప్రాణత్యాగాల గురించి అవగాహన కల్పిస్తూ, దేశాన్ని మించిన ధర్మం లేదని జవానులకు సెల్యూట్ అని అన్నారు.అనంతరం ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యక కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్యను ప్రకటించాలి

**జనగామ టౌన్ జూలై 26 మేజర్ న్యూస్ సూర్య**



బీసీల కోసం 50 ఏండ్లుగా అనేక ఉద్యమాలు చేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించాలని జనగామ జిల్లా బీసీ సంక్షేమ యువజన విభాగం అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లాలో బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యువజన అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఆర్ కృష్ణయ్య ను ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుంటే బీసీలకు సముచిత స్థానం కల్పించడంతోపాటు తెలంగాణకు తగిన గుర్తింపు వస్తుందన్నారు. గతంలో ఏపీ నుంచి ఉపరాష్ట్రపతిగా వెంకయ్యానాయుడు ఎన్నికయ్యారని ఈసారి తెలంగాణకు అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే అనేక ఉద్యమాలు చేసిన ఆర్.కృష్ణయ్యకు పద్మశ్రీ, అవార్డు కూడా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము.

# త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు

## బి ఆర్ యస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించటం ఖాయం



### మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కమ్మగాని నాగన్న

**పాలకుర్తి జూలై 26 మేజర్ న్యూస్ (సూర్య)**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ యస్ పార్టీ గెలుపు దిశగా పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలి అని మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కమ్మగాని నాగన్న లు పిలుపు ఇచ్చారు.పాలకుర్తి మండలం,బమ్మెర గ్రామంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గ్రామ బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని గోపాల్ గౌడ్ అధ్యక్షతన అధ్యక్షతన జరిగిన స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది.. ఈ కార్యక్రమనికి నాగిరెడ్డి, నాగన్న లు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీల లో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ఇచ్చినా 6 గ్యారెంటీలు తుంగలో తొక్కి పూట కొక్క మాట మారుస్తు కాలం గడుపుతున్న రన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీలు,ఏ ఒక్క గ్యారంటీ నేరవేర్చింది లేదన్నారు. ఏ ఊరికి వెల్లిన కాంగ్రెస్ నాయకులపైన ప్రజలు తిరుగప డుతున్నరన్నారు. ఇందిరమ్మ ఇండ్ల,వంటి కార్యక్రమాలు స్థానిక సంస్థల స్టంట్ లు అని కాంగ్రెస్ పార్టీని అని వారు ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారన్నారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బమ్మెర గ్రామంలో చేసిన అభివృద్ధి పనులే బి ఆర్ యస్ పార్టీని గెలిపిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్లఎల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ దార శంకరయ్య,మండల రైతు ప్రచార కార్యదర్శివెన్నకూస యాకయ్య,యూత్ అధ్యక్షుడు జిట్టబోయిన కోంరెల్లి,జంపాల రాజు,చీనూరి సోమయ్య,బత్తిని దేవయ్య,మారేపెల్లి యాకయ్య,వెన్నకూస యాదగిరి,బత్తిని మదన్,మచ్చ ఎల్లయ్య,దండు చంద్రయ్య,శివరాత్రి సోమయ్య,శివరాత్రిసోమయ్,ఎండీ కాశీమ్, జిట్టబోయిన సమ్మయ్య,బోయిని నర్సయ్య,వల్లెపు సోమయ్య,జిట్ట బోయిన కొమురయ్య, శివరాత్రి రాజు,జిట్టబోయిన సోమనర్సయ్య,పెరబోయిన పర్శరాములు,పెంతల వెంకన్న, శివరాత్రి సోమన్,పెంతల మహిపాల్,పెంతల చంద్రయ్య,జిట్టబోయిన సోమల్లుపందిబోయిన నర్సయ్య బమ్మెర గ్రామ బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో రైతాంగానికి పత్తి పంట అపార నష్టం

## మండలంలో ఊపందుకున్న వరి నాట్లు

## యూరియా కోసం రైతుల పట్టణాలకు పరుగు

## బ్లాక్ లో అధిక ధరలకు యూరియా అమ్మకాలు

**నడికుడా జులై 26 మేజర్ న్యూస్ సూర్య**

గత వారం రోజులుగా నడి కూడ మండలంలో కురుస్తున్న భారీ వర్షాల మూలంగా పత్తి సాగు చేస్తున్న రైతాంగానికి అపార నష్టం కనిపిస్తుంది. ఖరీఫ్ సీజన్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవ పోవడం పత్తి పంట వేసిన రైతులు పంటలను కాపాడుకునేందుకు వివిధ ప్రయత్నాలు చేశారు. ఒక మోతాదులో పత్తి చెట్లు పెరిగాయి. గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల మూలంగా పత్తి మొలకలు చనిపోవడం కుంగిపోవడం జరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**జోరుగా వరి నాట్లు**

వారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో మండలంలో వరి నాటు జోరుగా సాగుతున్నాయి. జులై మొదటి వారంలో రైతులు వరి నారుమలను తయారు చేసుకొని ములక లు అలకగా అవి వరి నాటు వేసేందుకు కొన్నిచోట పెరిగాయి. వరి నాట్లకు అనుకూలంగా వర్షాలు పడడంతో నారు పెరిగినవారు నాటులో బిజీగా అయినారు. వరి నాటలలో కాంప్లెక్స్ తో పాటు యూరియా బస్తాలు అవసరం ఉండడంతో రైతులు యూరియా కోసం పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. పనులు మానుకొని పట్టణాలకు యూరియా కోసం వెళ్లిన రైతులకు ఆగ్రో సేవా కేంద్రాలు ప్రాథమిక సహకార సంఘాల వద్ద యూరియా ఆశించిన స్థాయిలో దొరకకపోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించగా 260 రూపాయలకు అమ్మవలసిన యూరియా బస్తా 300 350 వరకు అమ్మకాలు సాగిస్తున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. పట్టణాల్లో మరికొందరు వ్యాపారస్తులు యూరియా బస్తాలకు కాంప్లెక్స్ ఇతర వస్తువులు లింకు పెట్టి అమ్మడం అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులకు అవసరమైన యూరియా అందుబాటులోకి గ్రామాల్లోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.



# ఉచిత చేప,రొయ్య పిల్లల పంపిణీకి బదులు నగదు జమ చేయాలి

**పాలకుర్తి జూలై 26 మేజర్ న్యూస్ (సూర్య)**

**నేటికీ సీఎంకు 500 మత్స్య సహకార సంఘాల రిజిస్టర్ పోస్టు లేఖలతో నిరసన**

**తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జనగామ జిల్లా 3 వ మహాసభలో తీర్మానం**

**లెల్లెల బాలకృష్ణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిలుపు**



ప్రతి మత్స్య సొసైటీ జల వనరులకు సరిపడెంతా ఉచిత చేప/రొయ్య పిల్లలను మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని, జనగామ జిల్లాలో చేప పిల్ల ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించాలని, జిల్లాలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ పిలుపునిచ్చారు.శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో గల శుభం గార్డెన్స్ లో (కరుణామూర్తి ప్రాంగణంలో) ఏర్పాటుచేసిన సంఘం సమావేశానికి నీరటి చంద్రయ్య, పిట్టల స్వరూప, చొప్పరి బిక్షపతి అధ్యక్షతన తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం జనగామ జిల్లా 3వ మహాసభలు ఘనంగా జరిగాయి.మహాసభల ప్రారంభ జెండావిష్కరణ సీనియర్ నాయకులు అన్నేబోయిన బిక్షపతి జెండావిష్కరణ చేసారు. అనంతరం సంఘం జాతీయ నాయకులు కరుణామూర్తి గారి చిత్రపటానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ పూలదండ వేసి నివాళులర్పించారు.అనంతరం ఈ మహాసభ ముఖ్య అతిథిగా హాజరైన లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఉచిత చేప రొయ్య పిల్లల విషయంలో నిర్దిష్టమైన ప్రకటన చేయకపోవడం రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికీ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సుమారు 500 మంది మత్స్య సొసైటీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కి రిజిస్టర్ పోస్టుల ద్వారా నిరసన తెలియజేశారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎలాంటి టెండర్లు లేకుండా మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో అర్హులైన అనేకమంది మత్స్యకారులకు సొసైటీలో కొత్తగా సభ్యత్వం తీసుకొని ప్రభుత్వ సంక్షేమలు పొందే విధంగా ముఖ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,దేశంలో కేంద్ర ప్రభుత్వం యన్.సి.డి.సి,యన్.ఎఫ్.డి.బి నిధులను ఎత్తివేయడాన్ని ప్రతి ఒక్కరు ప్రశ్నించారని మాట్లాడారు.జనగామ ప్రాంత ప్రముఖ వైద్యులు డా.మాచర్ల బిక్షపతి గారు,సంఘం జనగామ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో 190 సొసైటీ ఐదు రిజర్వాయర్లతో పుష్కలమైన మత్స్య సంపద అవకాశం ఉన్న జిల్లాలో చాప పిల్లల ఉత్పత్తి కేంద్రం లేకపోవడం బాధాకరమని జిల్లా అధికార యంత్రాంగం పాలకవర్గాలు వెంటనే కలగజేసుకొని చప్పపల్లి ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించాలని, తెలంగాణలో భూముల రేట్లు విపరీతంగా పెరగడంతో భూస్వాములు దళారీలో పెద్ద ఎత్తున చెరువులు కుంటలు కబ్జాలు చేస్తున్నారని దీంతో మత్స్యకాలకని ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రభుత్వం చెరువులు కుంటలు సాటిలైట్ ద్వారా సర్వే చేయించి ఫెన్సింగ్ వేయించాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో మత్స్య కారుల సమస్యలపై పోరాడిన కరుణామూర్తి గారి ప్రాంగణంలో ఈ మహాసభ జరగడం మంచి విశేషమని, వారి స్ఫూర్తి తో భవిష్యత్ లో జరిగే మత్స్య కారుల పోరాటాల్లో మత్స్య కారులు పాల్గొని సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వడపల్లి రాజు ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య పాలకుర్తి మాజీ ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు దాసరి మధు జిల్లా నాయకులు పంగ సైదులు పిట్టల స్వరూప ఉదయ్ కవిత కాట కృష్ణ నాని రామస్వామి దండు కుమార్ కూరాకుల శ్రీనివాస్ దుసరి నాగరాజు కండ్లకొల్ల కిషన్ చింతల శ్రీనివాస్ అన్యపు రమేష్ బండి సంజీవులు నీరటి సోమయ్య బోళ్ల రాఘవులు 300 మంది ప్రతినిధులు ఈ మహాసభలలో పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ మాజీ శాసనసభ్యులు ఎసిరెడ్డి నరసింహారెడ్డి గారి 34వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

**పాలకుర్తి జూలై 26 మేజర్ న్యూస్ (సూర్య)**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ నరసింహారెడ్డి గారి 34వ వర్ధంతి సభ ఈనెల 28న జనగామలోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరగ నందున సిపిఎం నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న కోరారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ఎసి రెడ్డి నరసింహారెడ్డి గారి వర్ధంతి సభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన నాయకుడు కామ్రేడ్ ఎసి రెడ్డి నరసింహారెడ్డి బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా అనే రోజులు పోవాలని , దున్నేవాడికి భూమి కావాలని, వెట్టి చాకిరి నిర్మూలించాలని, అంటరానితనానికి వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సాగిందన్నారు. ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో పది లక్షల ఎకరాల భూమి కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పంపిణీ చేయబడిందని తెలిపారు. ఈ పోరాటంలో 4వేల మంది యోధులు అమరులైనారని వివరించారు. పోరాట ఫలితంగా పీడిత ప్రజలకు స్వేచ్ఛ లభించడమే కాక భూమి దక్కిందని, దేశంలో భూసంస్కరణల చట్టం తీసుకురావడానికి నాంది పలికిందన్నారు . దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ప్రజలపై భారాలు వేస్తూ ప్రజల మధ్య సమస్యలు సృష్టిస్తూ పాలన సాగిస్తూ నిత్యవసర వస్తువులైన పెట్రోల్, డీజిల్, గ్యాస్, వంటనూనె, పప్పులు, ఉప్పులు కూరగాయల ధరలు పెంచి మోయలేని భారాలు వేస్తూ కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుడైన ఏసి రెడ్డి నరసింహారెడ్డి గారు పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం నీతిగా నిజాయితీగా అలుపెరుగని పోరాటం చేసి అసెంబ్లీలో ప్రజావాణిని వినిపించిన గొప్ప నాయకుడు అన్నారు. జనగామ లోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరిగే వర్ధంతి సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ గారు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ గారు హాజరవుతున్నారని సభకు ప్రజలు అభిమానులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, వివిధ గ్రామాల నాయకులు భూమ వెంకన్న, గుండె వేణు, పైడిపాల శేఖర్, వీరస్వామి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



### సెయింట్ మేరీ పాఠశాలపై చర్య తీసుకోవాలని

## జిల్లా కలెక్టర్,డిఓకు ఫిర్యాదు

### విద్యార్థి సంఘ నాయకులు పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్



**దంతాలపల్లి జూలై( సూర్య న్యూస్) 26,**

మండలంలోని సెయింట్ మేరీ ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా నడుస్తుందని, పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీఈఓ కు విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో, ప వినతి పత్రం సమర్పించారు, పాఠశాల, పాఠశాలయాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని విద్యార్థి నిరుద్యోగ చేసి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ సెయింట్ మేరీ పాఠశాలకు యాజమాన్య హక్కులు లేవని లీస్డ్ లేదని నిబంధనలకు విరుద్ధంగా ఐఐటి మెడికల్ ఫౌండేషన్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తుందని ఫిట్నెస్ లేని అర్హత లేని ఉపాధ్యాయుల చేత విజయవదన చేపిస్తున్న పాఠశాలపై తక్షణమే చర్య తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ డీఈవో రవీందర్ రెడ్డి ప్రత్యేకంగా కలిసి పాఠశాల విషయంలపై వివరించి వినతి పత్రం అందజేశారు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేసినట్లు వరకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్ శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## మరో ముప్పై సంవత్సరాల పాటు డోర్నకల్ లో కాంగ్రెస్ దే విజయం...

**డోర్నకల్ నియోజకవర్గం ముమ్మాటికీ కాంగ్రెస్ కంచుకోటే...!!**

**నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వవిప్ డాక్టర్ రామచంద్రునాయక్**



**డోర్నకల్ జూలై 26: మేజర్ న్యూస్ (సూర్య)**

డోర్నకల్ మండల కేంద్రంలోని నూతన ఆహారభద్రత రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండుసార్లు మినహాయిస్తే ప్రతిసారీ ఈ శాసనసభ స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిందని డోర్నకల్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కంచుకోటగా ముప్పై సంవత్సరాలపాటు కాపాడే బాధ్యత నేను తీసుకుంటే..., ఆ..శక్తిని డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు నాకు అందించాలి ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ,పేదలపక్షాన నిలుస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ పాలనలో పేదల పట్ల తీవ్ర అన్యాయం జరిగిందని,10 సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. పేదలు ఎన్నిసార్లు మొర పెట్టినా ప్రభుత్వం స్పందించలేదని ఇప్పుడున్న ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేదల కష్టాలను గమనించి, వారికి సహాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా, కులాలకు అతీతంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం దళారుల చేతుల్లోకి వెళ్ళే పరిస్థితిని తలచుకుంటే, నేడు ప్రతి పైసా నిజమైన లబ్ధిదారుని చేరేలా చూస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆహార భద్రతతో పాటు, సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, మాజి ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీగ్రామశాఖఅధ్యక్షులు బిక్షపతి కి మాతృవియోగం

**నెల్లికుదురు జులై26 మేజర్ న్యూస్(సూర్య)**

మండలంలోనివావిలాల గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలమాస బిక్షపతిమాతృమూర్తి అనారోగ్యంతోశనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించిపూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంవారికుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంటకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, నైనాల ఎంపిటిసిపెరుమాండ్ల గుట్టయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ జాటోతు సుందర్ నాయక్,సీనియర్ నాయకులునలమాస శ్రీనివాస్,ఎల్ హెచ్ పి యస్ మండల అధ్యక్షులు గ్రామశాఖ అధ్యక్షులు వీరన్న నాయక్,మదనతుర్తి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మునిగలవీడు గ్రామ శాఖ అధ్యక్షులువెంకటేష్,బంజర గ్రామపార్టీ అధ్యక్షులు బొమ్మోజు అనిల్,రావిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు బండపల్లి కృష్ణ,పార్వతమ్మగూడెంమాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



## డేవిడ్ రాజుకు ఉత్తమ సేవా అవార్డు

**తొర్రూరు జులై26(సూర్య న్యూస్)**




మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు డేవిడ్ రాజుకు ఉత్తమ సేవలను గుర్తించిన, హోలీ ఫ్రెండ్స్ ఎ.ాం ం డే ష న్ హైదరాబాద్, వారు ఉత్తమ సేవా అవార్డుకు ఎంపిక చేశారు,ఈ అవార్డు ను హోలీ ప్రిన్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్ చేతుల మీదుగా ధర్మారపు డేవిడ్ రాజ్ జిల్లా ఉత్తమ సేవా అవార్డును అందుకోవడం జరిగింది జరిగింది .ఈ సందర్భంగా డేవిడ్ రాజ్ మాట్లాడుతూ నాకు అవార్డును అందించిన హోలీ ప్రిన్స్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు, ఈ స్ఫూర్తితో మరెన్నో సామాజిక సేవలు అందించడానికి ఎంతగానో కృషి చేస్తానని ఆయన తెలియజేశారు

## గార స్వామిపార్థివ దేహానికి నివాళులర్పించిన వీరగాని మల్లేశం గౌడ్



**నెల్లికుదురు జూలై 26 మేజర్ న్యూస్(సూర్య)**

మండల కేంద్రానికిచెందినగారస్వామి మృతి చెందడంతోవిషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరగాని మల్లేశంగౌడ్ శనివారం మృతదేహాన్నిసందర్శించిన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందనిధైర్యం చెప్పారు.వారి వెంట మాల మహానాడు రాష్ట్ర నాయకులు యశోద భాస్కర్, ఎండి రెహమాన్,వరిపెల్లి వెంకటేష్,హెచ్ అశ్విన్, పత్తి దర్గయ్య,యాకన్న,బాణాల సంజీవ,గుంటూరు సతీష్,గార శ్రీను తదితరులు ఉన్నారు.

## బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహితను సన్మానించిన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్

**నర్సంపేట జూలై 26 మెజర్ (న్యూస్ )సూర్య**

జూనియర్ కాలేజ్ అభివృద్ధి చేసి, విద్యార్థుల ఎదుగుదలకు సౌకర్యం కల్పించి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపల్ సంపత్ కుమార్ రాష్ట్ర బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు తీసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎలెక్ట్ 303 డాక్టర్,, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి 1984-86 విద్యార్థుల తరుపున సన్మానించడంలి జరిగింది... ఈ సందర్భంగా డాక్టర్,, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూగత సెప్టెంబర్ లో 1984- 86 GJC SSC బ్యాచ్ సభ్యులు మరియు 1983- 84 బ్యాచ్ సభ్యుల నుండి 85000/- రూపాయల విలువైన మధ్యాహ్న భోజనం సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత సేవలందించాలని తెలిపారు.




# పాఠశాలల్లో ఉచిత టీ షర్టు పంపిణీ...




**మహబూబాబాద్ జులై 26 మేజర్ న్యూస్ (సూర్య)**

మహబూబాబాద్ మండలం, కంబాలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ మహబూబాబాద్ వారిచే ఉచిత టీ షర్ట్ లను అచ్చ ప్రశాంత్,ప్రియాంక దంపతులు, 1996-97 తక్షశిల పబ్లిక్ పాఠశాల ఎస్ఎస్సి విద్యార్థులు రామసహాయం జయకర్ రెడ్డి జ్ఞాపకార్థం ఈ పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యులు జి.లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా జి ఉప్పలయ్య పాల్గొని మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సేవలు అభినందనీయం అన్నారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఉపాధ్యాయలు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన అచ్చ ప్రశాంత్, ప్రియాంక దంపతులు తమ పాప ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన సందర్భముగా పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు వీరిని ఆదర్శం గా తీసుకొని ఇంకా కొంత మంది ముందుకు రావాలాన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువే పేద పిల్లలకు సహాయం చేయడంలో తమ సంస్థ పని చేస్తుంది అన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల అందరికి ఒకే డ్రెస్ కోడ్ ఉండాలనే లక్ష్యంతో నూతన ఒరవడికి శ్రీకారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థిని,విద్యార్థులకు టీ షర్ట్స్ ఉండాలనే దృఢ సంకల్పంతో సాధ్యమైనంత వరకు అన్ని పాఠశాలలకు ఏకరూప టీ షర్ట్స్ ను అందజేయాలని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్ణయించుకుందన్నారు. దానిలో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు అందరికీ టీ షర్ట్స్ ను పంపిణీ చేయడం జరిగినదని తెలిపారు.ఈ కార్యక్రమములో తెలంగాణ సాంస్కృతి సారధి జిల్లా అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ,ఉపాధ్యాయ బృందం సోహన్ బి శ్రీనివాస్ రావు, అవునూరి రవి, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, వీరభద్రం, మల్లారెడ్డి, తిరుపతి, ఝాన్సీ, సోమేశ్వర్, కృష్ణమూర్తి, యుగేందర్ రాధిక, సువర్ణ, శ్రీజ , కవిత, విద్యార్థిని విద్యార్థుల తల్లి, తండ్రులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం శిక్షణ తరగతులు

**దేవరుప్పుల జూలై 26 మేజర్ న్యూస్ (సూర్య):**




బీఆర్ఎస్వి రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు శనివారం హైదరాబాద్ మల్లాపూర్ వివిఎస్ఆర్ గార్డెన్స్ లో బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు సభాధ్యక్షులుగా జరిగిన భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం సదస్సుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ బీఅర్ఎస్వీ నాయకులు హాజరుకావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పందేనబోయిన మధు ముదిరాజ్ గుండె రమేష్ బానోతు నవీన్ నాయక్ మహమ్మద్ యాకూబ్ పాషా నీలారపు శ్రీకాంత్ గంగారపు ఆరుణ్ నలుగూరి పరుశురాములు బానోత్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మమ్మురంగా ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీలు

**మరిపెడ,జూలై 26,మేజర్ న్యూస్(సూర్య):**




ఎరువులు అధిక వక్రయించినా,స్టాక్ ఉన్నా లేదని చెప్పినా కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ విజయ్ చంద్రా హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు శనివారం మరిపెడ మండలంలో వివిధ ఫర్టిలైజర్స్,సీడ్స్,ఎరువుల దుకాణాలలో ఏడీఏ,ఏవో టెక్ శ్రీదేవి, ఏఈవో బి.వీరాసింగ్ లతో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలోని స్టాకును నిల్వ ఉన్న ప్రస్తుత స్టాకు వివరాలు ఆన్లైన్ రిజిస్టర్ గోడౌన్ లు క్రాస్ చెక్ చేశారు. ప్రస్తుత సీజన్ అనుగుణంగా మండలంలో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.నకిలీ విత్తనాలు ఎరువులు, విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో వీరసింగ్ తెలిపారు.

## విద్యార్థులకు టై బెల్టులను పంపిణీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్

**కురవి జూలై 26,మేజర్ న్యూస్ (సూర్య ):**

కురవి మండలం కంచర్ల గూడెం తండా ప్రాథమిక పాఠశాలలో డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ పిలుపు మేరకు దాతలు మాలోత్ గణేష్ గీతలు సమకూర్చిన టై -బెల్టులను ముఖ్య అతిథిగా విచ్చేసిన రాంచంద్రు నాయక్ చేతుల మీదుగా విద్యార్థులకు టై-బెల్టులు పంపిణీ చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రాంచంద్రు నాయక్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరు ఉన్నతమైన మనస్సుతో సామాజిక సేవా కార్యక్రమాలతో తమ సేవా దృక్పథాన్ని చాటి చెప్పాలన్నారు. దాతలు గణేష్ గీతలు కూడా తమ వంతు సహాయంగా తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టై-బెల్టులు పంపిణీ చేసే ఆలోచన రావడం చాలా సంతోషకరమని అన్నారు విద్యార్థులు బాగా చదువుకొని తల్లి తండ్రులకు ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురాలవాని కోరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బాలు నాయక్, నాయకులు సారయ్య,మూడు రజిత బసవ విష్ణు ప్రభాకర్ మాలోత్ రవికుమార్ విక్రమ్ సుధ గాని విక్రమ్ భూక్య రమేష్ ప్రదానోపాధ్యాయులు వెంకన్న అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.